www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 348 ISSUE : 348 | శుక్రవారం, 15 మే, 2026 FRIDAY, MAY 15, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00

## ప్రకృతి ప్రళయం..

• యూపీలో గాలివాన బీభత్సం.. • 100 మందికి పైగా మృతి • 72 మందికి గాయాలు • నేలకొరిగిన చెట్లు, విద్యుత్తు స్తంభాలు, దెబ్బతిన్న ఇళ్లు • పలుచోట్ల వంతెనలు కూలి నిలిచిన రాకపోకలు • సహాయక చర్యలు వేగవంతం చేయాలని సీఎం యోగి ఆదేశం • 50 అడుగుల ఎత్తుకు ఎగిరిపడిన వ్యక్తి.. • సోషల్ మీడియాలో వైరల్

2 లో..

# జూన్ 25 నుంచి సర్

• జూలై 24 దాకా ఓటర్ల వివరాల సేకరణ.. • అక్టోబరు 1న ఓటర్ల తుది జాబితా ప్రచురణ

**న్యూఢిల్లీ, (వార్త వేదిక సూర్య)-మే 14:**

మూడో దశలో ఏపీ, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తెలంగాణలో జూన్ 25 నుంచి జూలై 24వరకు బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో జరుగుతున్న జనా భా లెక్కల ప్రక్రియకు వినియోగిస్తున్న సిబ్బందితో నే సర్ ప్రక్రియనూ సమాంతరంగా నిర్వహించేలా తేదీలను ఖరారు చేసినట్లు గురువారం వెల్లడించింది. మూడో దశ పూర్తయితే జమ్మూకశ్మీర్, లద్దాక్, హిమాచల్‌ప్రదేశ్ మినహా దేశమంతా సర్ ప్రక్రియ ముగిసినట్లని ఈసీ వెల్లడించింది. ఆ మూడు రాష్ట్రా లు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రెండో విడత జనాభా లెక్కల ప్రక్రియ ముగిశాక, అలాగే, హిమపాతం తగ్గి వాతావరణం అనుకూలించాక సర్ ప్రక్రియకు షెడ్యూల్‌ను ప్రకటిస్తామని తెలిపింది. మూడో దశను ఈ నెల 30న ప్రారంభించి.. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ, ఒడిసా, మిజోరం, సిక్కిం, మణిపూర్, ఉత్తరాఖండ్, అరుణాచల్‌ప్రదేశ్, హరియాణా, చండీగఢ్, పంజాబ్, మేఘాలయ, మహారాష్ట్ర, ఝార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, దాదర్ అండ్ నాగర్ హవేలీ-డామన్ దయ్యూలలో దశలవారీగా ప్రక్రియను మొదలెట్టనున్నట్లు తెలిపింది. మూడో దశలో 3,94,541 మంది బీఎల్‌వోలు(బూత్ లెవల్ అధికారులు) ఇంటింటికీ వెళ్లి 36,73,87,831 మంది ఓటర్ల వివరాలను కచ్చితత్వంతో పరిశీలిస్తారని పేర్కొంది. వివిధ రాజకీయ పార్టీలు నియమించిన 3,42,409 మంది బీఎల్‌ఏలు(బూత్ స్థాయి ఏజెంట్లు) ఈ ప్రక్రియలో బీఎల్‌వోలకు సహకరించనున్నట్లు తెలిపింది. ఎన్నికల అధికారులు, ఓటర్లు, రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో నిర్వహించనున్న ఈ ప్రక్రియలో పూర్తి పారదర్శకత కోసం అన్ని పోలింగ్ బూత్‌లకు ఏజెంట్లను నియమించాలని రాజకీయ పార్టీలను ఈసీ కోరింది. 3వ దశ సర్ ప్రక్రియను ముగించి ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల తుది ఓటర్ల జాబితాలను ఈ ఏడాదే వేర్వేరు తేదీల్లో ప్రకటిస్తామని పేర్కొంది. ముందుగా ఒడిసా, సిక్కిం, మిజోరం, మణిపూర్‌లకు సెప్టెంబరు 6న, చివరగా త్రిపురకు డిసెంబరు 23న తుదిజాబితాలు విడుదల చేస్తామ ని వెల్లడించింది. తొలి రెండు దశల్లో 59కోట్ల మంది ఓటర్ల వివరాలను పరిశీలించామని, ఇందులో 6.3 లక్షల మందికిపైగా బీఎల్‌వోలు, 9.2 లక్షల మందికిపైగా బీఎల్ఏలూ పాల్గొన్నారని ఈసీ తెలిపింది. రెండో దశలో 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ ద్వారా 10.2 శాతం ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. సర్ ప్రక్రియ చేపట్టకముందు ఆ 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తం 50.99 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వారిలో 5.18 కోట్ల మంది పేర్లను మిగతా 2లో..




# మోడీ సర్కార్ ఫెయిల్




• నీట్ రద్దు.. నోట్ల రద్దు లాంటిదే! • ఇది నియంతృత్వ, నిరంకుశ నిర్ణయం • యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిన మోదీ సర్కారు • పేపర్ లీకైతే సంబంధిత మంత్రిపై చర్యలు తీసుకోరా? • మోదీ పదేళ్ల పాలనలో 93 పేపర్లు లీక్! • కేంద్రం తీరుపై సీఎం రేవంత్ ఆగ్రహం

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే14:**

నీట్-యూజీ 2026 పరీక్ష రద్దు నిర్ణయం దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు లాంటిదేనని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మోదీ సర్కారు నియంతృత్వ, నిరంకుశ నిర్ణయమని ఆరోపించారు. పదేళ్ల మోదీ పాలనలో 93 పేపర్లు లీకయ్యాయని తెలిపారు. పేపర్ లీక్ అయితే కనీసం సంబంధిత మంత్రిపై చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీకులు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. ఏళ్ల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. చాలా మంది తల్లిదండ్రులు అప్పులు చేసి, నగలు అమ్ముకొని పిల్లలను నీట్ పరీక్ష కోసం సిద్ధం చేస్తారని, వారి ఆశలన్నీ గల్లంతవడం బాధాకరమని అన్నారు. 2019 నుంచి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని ఆరోపించారు.

**ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలోనే లోపాలు..**

2014 మేలో మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టాక దేశంలో ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో లోపాలు బహిర్గతం అయ్యాయని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డికేడ్' శ్వేత పత్రం ప్రకారం కేంద్ర, రాష్ట్ర పరీక్షల్లో 93 పేపర్ లీక్ ఘటనలు జరిగాయని తెలిపారు. వీటి వల్ల సుమారు రెండు కోట్ల మంది విద్యార్థులు ప్రభావితం అయ్యారని చెప్పారు. 2024లో కేవలం 8 వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని గుర్తుచేశారు. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లో 14 లీక్‌లు జరిగాయని తెలిపారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హరియాణా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ జాబితాలో ఉన్నాయని వివరించారు. నీట్ రద్దు నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని.. రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

**మంత్రుల కాన్వాయ్‌ల్లోనూ వాహనాల కుదింపు**

పొదుపు చర్యల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్‌లో వాహనాలు తగ్గాయి. సీఎం ఆదేశాల మేరకు వాహనాల కుదింపుపై భద్రతా విభాగం అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటిదాకా సీఎం కాన్వాయ్‌లో 9 వాహనాలు ఉండగా.. తాజాగా 3 వాహనాలతోనే ట్రయల్ నిర్వహించారు. ఈ మేరకు గురువారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసం నుంచి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం వరకు సీఎం వచ్చి, వెళ్లే సమయంలో 3 వాహనాలే ఉన్నాయని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. అయితే, ఈ ట్రయల్ రన్‌ను భద్రతా పరంగా పరిశీలించిన తర్వాత మరొక వాహనాన్ని పెంచాలా? మిగతా 2లో..



## ఇంధన వాడకాన్ని తగ్గిద్దాం

• ప్రజలకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పిలుపు • గవర్నర్ కాన్వాయ్‌లో 50 శాతానికి వాహనాల కుదింపు

2 లో..

# తైవాన్ విషయంలో తప్పు చేస్తే ఘర్షణ తప్పదు

• అమెరికా అధ్యక్షుడికి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ స్పష్టీకరణ • తైవాన్‌కు సైనిక సహకారం అందివ్వొద్దని సున్నిత హెచ్చరిక • రెండు గంటలపాటు చర్చలు జరిపిన ఇద్దరు నేతలు

**బీజింగ్, మే 14:** తైవాన్‌కు అమెరికా సైనిక సహకారం అందించటంపై గుర్రుగా ఉన్న చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్.. అగ్రరాజ్యాధినేతకు నేరుగా హెచ్చరికలు జారీచేశారు. తైవాన్ విషయంలో ఏమాత్రం తప్పుడు నిర్ణయాలు తీసుకున్నా ఘర్షణ తప్పదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ముఖంమీదే తేల్చిచెప్పేశారు. రెండురోజుల చైనా పర్యటనలో ఉన్న ట్రంప్.. గురువారం షీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్‌లో రెండు గంటలపాటు ఏకాంతంగా జరిగిన చర్చల్లో తైవాన్ వివాదం తోపాటు పశ్చిమాసియా యుద్ధం, హోర్ముజ్ జలసంధి మూసివేతతో ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన సంక్షోభం, అమెరికా-చైనాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం తదితర అంశాలపై చర్చలు జరిపారు. చర్చల వివరాలను అధికారికంగా మిగతా 2లో..






## ఇంటర్ ఫస్టియర్‌లోనూ ప్రాక్టికల్స్

• మ్యాథమెటిక్స్, హ్యూమానిటీస్, లాంగ్వేజెస్‌లో కూడా • క్రియాశీల అభ్యాసన విధానానికి (ఏబీఎల్‌కు) 20శాతం మార్కులు • వార్షిక రాతపరీక్షకు 80శాతం మార్కులు

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే14:**

ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. విద్యా విధానం, పరీక్షల్లో మార్పులకు సంబంధించి గతంలో ఇంటర్ బోర్డు చేసిన ప్రతిపాదనలకు గురువారం ఆమోదం తెలిపింది. ఇప్పటివరకు ప్రయోగ విద్య (ప్రాక్టికల్స్) ద్వితీయ సంవత్సరం (సెకండియర్) ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు మాత్రమే ఉండగా.. ఇకపై ప్రథమ సంవత్సరం (ఫస్టియర్) విద్యార్థులకు కూడా తప్పనిసరి చేసింది. అంతేకాదు ఇకపై మ్యాథమెటిక్స్‌తో పాటు అన్ని సబ్జెక్టులు, లాంగ్వేజెస్‌లోనూ ప్రాక్టికల్స్ ఉంటాయి. ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ మార్పులు అమల్లోకి రానున్నాయి. ఆ వివరాలివీ. ఇప్పటివరకు ఇంటర్ సెకండియర్‌లో భౌతిక, రసాయన, వృక్ష, జంతు శాస్త్రాల్లోనే ప్రాక్టికల్స్ ఉన్నాయి. ఇకపై ఫస్టియర్ వారికీ ప్రాక్టికల్స్ ఉంటాయి. ప్రథమ సంవత్సరంలో 15, ద్వితీయ సంవత్సరంలో 15 మార్కులకు ప్రాక్టికల్స్ ఉంటాయి. మిగతా 2లో..

# ఉత్కంఠకు తెర..

• కేరళ సీఎంగా సతీశన్ • చివరిదాకా రేసులో కేసీ, రమేశ్ చెన్నితాల.. • 18న ప్రమాణం • న్యాయవాది నుంచి సీఎం దాకా.. వరుసగా 6 సార్లు ఎమ్మెల్యే • కేరళ ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం: సతీశన్ • అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటా: కేసీ వేణుగోపాల్

**న్యూఢిల్లీ/తిరువనంతపురం, మే 14:**

కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత.. 10 రోజుల సుదీర్ఘ ఉత్కంఠకు తెరదించుతూ కాంగ్రెస్ సీనియర్ నేత వి.డి. సతీశన్‌ను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. సీఎం పదవి కోసం కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల నుంచి గట్టి పోటీ ఎదురైనప్పటికీ వారిద్దరినీ కాదని సతీశన్ వైపు మొగ్గు చూపింది. ప్రజల్లో బలం ఉన్న నేత కావడం, మిత్రపక్షాలైన ఐయూఎంఎల్, కేరళ కాంగ్రెస్ వంటి పార్టీల నుంచి కూడా ఆయనకే మద్దతు లభించింది. 45శాతం ముస్లిం ఓటర్లు ఉన్న వయనాడ్‌లో.. అక్కడ ఎంపీగా ఉన్న మిగతా 2లో..



# చివరిగింజ వరకు కొంటాం

• రైతులకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ • పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్ల పరిశీలన

**ఖమ్మం, (వార్త వేదిక సూర్య)-మే14:**

రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కరింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.





## రచయిత్రి శారదా అశోకవర్ధన్ కన్నుమూత

• తొలితరం తెలుగు సినీ గీత రచయిత్రిగా గుర్తింపు • అనేక సాహిత్య ప్రక్రియల్లో వందలాది రచనలు

2 లో..

సంపుటి: 1 సంచిక: 348 వార్త వేదిక సూర్య శుక్రవారం, 15 మే, 2026

# మోడీ సర్కార్ ఫెయిల్

(మొదటి పేజీ తరువాయి)

వద్దా? లేక మరో వాహనాన్ని తగ్గించాలా? అనే దానిపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. ఢిల్లీలో ప్రధాని మోదీ రెండు వాహనాల్లోనే వెళ్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ కాన్వాయ్‌లోనూ మూడు లేక రెండు వాహనాలనే వినియోగించే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఈ అంశంపై శుక్రవారం స్పష్టత వస్తుందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. కాగా, శుక్ర, శనివారాల నుంచి మంత్రుల కాన్వాయ్‌ల్లోని వాహనాలను సైతం కుదించనున్నట్లు అధికారులు తెలిపారు.

### వీడీ సతీశన్‌కు సీఎం శుభాకాంక్షలు

కేరళం సీఎంగా ఎంపికైన వీడీ సతీశన్‌కు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కేరళం ప్రజలకు దశాబ్దాలుగా సేవ లందిస్తూ.. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్న సతీశన్‌కు సముచిత గుర్తింపు లభించిందని అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమగ్రాభివద్ధికి మద్దతుగా.. విస్తృతంగా ప్రచారం చేసిన కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజలు అధికారం అప్పగించారన్నారు. సతీశన్ నాయకత్వంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం, పరస్పర సహకారం వంటి రంగాల్లో కేరళం ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి తెలంగాణ సర్కారు సిద్ధంగా ఉందని గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వీడీ సతీశన్‌కు టీపీసీసీ చీఫ్ మహేష‌కుమార్‌గౌడ్ సైతం అభినందనలు తెలిపారు.

# జూన్ 25 నుంచి 'సర్'

(మొదటి పేజీ తరువాయి)

తొలగించి, 45.81 కోట్ల మందితో తుది జాబితాను ప్రచురించారు. తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాలలో జూన్ 15 నుంచి 24వ తేదీ వరకు సన్నాహక, శిక్షణ, ప్రింటింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారు. జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరిస్తారు. వాటిని పరిష్కరించాక అక్టోబరు 1న ఓటర్ల తుది జాబితాను ప్రచురిస్తారు. తెలంగాణలో 3,39,20,705 మంది ఓటర్లు ఉండగా, 35,985 మంది బీఎల్‌వోలు, 25,886 మంది బీఎల్ఏలు సర్ ప్రక్రియలో పాల్గొననున్నారు. ఇక ఢిల్లీ, కర్ణాటక, మేఘాలయ, మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లలో జూన్ 30 నుంచి జూలై 29 వరకు బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, హరియాణా, చండీగఢ్‌లలో జూన్ 6 నుంచి 14వ తేదీ వరకు సన్నాహక, శిక్షణ, ప్రింటింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూన్ 15 నుంచి జూలై 14వ తేదీ వరకు బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారు.

### ఓటర్లు ఉత్సాహంగా పాల్గొనండి: సీఈసీ

మూడో దశ సర్ ప్రక్రియలో ఓటర్లంతా ఉత్సాహంగా పాల్గొని ఎన్యూమరేషన్ ఫామ్‌లను పూర్తిచేయాలని ముఖ్య ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ పిలుపునిచ్చారు. అర్హత కలిగిన ఓటర్ల పేర్లను మాత్రమే ఎన్నికల జాబితాలో ఉంచేందుకు, అనర్హుల పేర్లను తొలగించే లక్ష్యంతో సర్ ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు.

# రచయిత్రి శారదా అశోకవర్ధన్ కన్నుమూత

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 14:

తొలితరం తెలుగు సినీ గీత రచయిత్రి, జవహార్ బాలభవన్ మాజీ డైరెక్టర్ శారదా అశోక వర్ధన్ (88) కన్ను మూశారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె బుధవారం రాత్రి బంజారాహిల్స్‌లోని తన కుమార్తె అరుణ నివాసంలో తుదిశ్వాస విడిచారు. శారద పుట్టి.. పెరిగిందంతా సికింద్రాబాద్‌లోనే. కుటుంబ పరిస్థితుల రీత్యా తన 17వ ఏట హైదరాబాద్ రాష్ట్ర సమాచార శాఖలో అసిస్టెంట్ అనువాదకురాలిగా చేరా రు. తర్వాత అదే శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా ఉద్యోగ విరమణ పొందారు. ఉమ్మడి ఏపీలో జవహార్ బాల భవన్ డైరెక్టర్‌గా పని చేశారు. ఉద్యోగంలో చేరే సమయంలో తండ్రి నూకల అప్పారావుతో జరిగిన సంభాషణ ఆధారంగా 'ఆత్మార్పణ' నాటకం రాయగా, ఆల్‌ఇండియా రేడియోలో ప్రసారమైంది. ఆకాశవాణిలో డిప్యూటేషన్ మీద పని చేసినప్పుడు.. కుటుంబ నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు రూపొందించారు. వందకుపైగా లలిత గీతాలు రచించగా, 'మనసాయెరా..మాధవా' 'ఎంత రాతి మనసు నీది' తదితర పాటలు ఆకాశవాణి శ్రోతల అభిమానాన్ని పొందాయి. శారద రాసిన గణపతి సుప్రభాతాన్ని మంగళంపల్లి బాలమురళీకృష్ణ ఆలపించారు. టీడీ పీ మహానాడు సందర్భంగా ఎన్టీఆర్‌పై ఆమె రచించిన బుర్ర కథ విశేషంగా ఆకట్టుకుంది. వచన, పద్య కవిత్వం, కథలు, నవలు, నాటకాలు... ఇలా అన్ని సాహిత్య ప్రక్రియల్లో రచనలు చేసిన ఘనత శారద సొంతం. 6 నృత్యరూపకాలు, 4 కవితా సంపుటాలు, 15 నవలలు, 300 పైగా కథలు, బాలసాహిత్యం, రెండు బుర్రకథలు కలిపి 88 పుస్తకాలుగా ప్రచురితమయ్యాయి. సినీ నటి భానుమతి ప్రోత్సాహంతో 'భక్తధృవ మార్కండేయ' సినిమాకు జోల పాట రాసి... తెలుగు సినీ రంగంలో మొదటి గీత రచయిత్రిగా పేరు పొందారు. శారద రచించిన 'స్త్రీ నాడు – నేడు' తదితర ధారావాహికలకు ఉత్తమ రచయిత్రిగా మూడు సార్లు బంగారు నంది పురస్కారాలు అందుకున్నారు. సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యురాలిగా, రీజనల్ బోర్డు చైర్‌పర్సన్‌గానూ సేవలందించారు. శుక్రవారం ఉదయం జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో శారద అంత్యక్రియలు జరగనున్నాయి.

# ఇంటర్ ఫస్టియర్‌లోనూ ప్రాక్టికల్స్

(మొదటి పేజీ తరువాయి)

వార్షిక రాతపరీక్ష 60 మార్కులకు ఉంటుంది. ఇక నుంచి ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరాలు రెండింటిలోనూ కొత్తగా ప్రాక్టికల్స్ విధానాన్ని అమలు చేయనున్నారు. ఇప్పటివరకు మొత్తం 75మార్కులకు రాతపరీక్ష ఉండేది. కొత్త విధానంలో 15 మార్కులను ఏబీఎల్ (యాక్టివ్ బేస్డ్ లెర్నింగ్ – క్రియాశీల అభ్యాసన విధానం)కు కేటాయించారు. రాతపరీక్ష 60 మార్కులకు ఉంటుంది. ఫస్టియర్, సెకండియర్ రెండింటిలోనూ.. కామర్స్, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, అకౌంటెన్సీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వంటి సబ్జెక్టులు, తెలుగు, ఇంగ్లిషు, హిందీ, ఉర్దూ లాంగ్వేజ్‌సలోనూ 20శాతం మార్కులను ఏబీఎల్‌కు కేటాయించారు. వీటిలో ఇప్పటివరకు మొత్తం 100 మార్కులకు రాతపరీక్ష ఉండగా.. ఇకపై 80 మార్కులకు నిర్వహిస్తారు. ఏబీఎల్‌కు 20 మార్కులు ఉంటాయి. ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా ప్రారంభిస్తున్న ఏసీఈ (అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్)లోనూ ప్రతి సబ్జెక్టులో 20 మార్కులు ఏబీఎల్‌కు, 80 మార్కులు రాతపరీక్షకు ఉంటాయి. ఇంటర్ ఫస్టియర్ కోసం ఈ ఏడాది కొత్త పాఠ్యాంశాలతో పుస్తకాలను

# ప్రకృతి ప్రళయం..

లఖ్‌నవూ, (వార్త వేదిక సూర్య)-మే 14:







ఉత్తరప్రదేశ్‌లో అకాల వర్షాలు పెను విషాదాన్ని నింపాయి. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కురిసిన భారీ వర్షాలు, పిడుగుపాట్లతో తీవ్ర ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లింది. వివిధ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఘటనల్లో 117 మంది మృతి చెందగా, 72 మంది గాయపడ్డారు. 170 పశువులు మృత్యువాత పడ్డాయి. 227 ఇళ్లు దెబ్బతిన్నాయి. అత్యధికంగా ప్రయాగ్‌రాజ్ జిల్లాలో 24 మంది మృతి చెందగా, భదోహీలో 18 మంది, మీర్జాపూర్‌లో 15 మంది, ఫతేపూర్‌లో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉన్నావ్, బదాయూన్, ప్రత్‌పగఢ్, బరేలీ, సీతాపూర్, రాయ్‌బరేలీ, చందౌలీ జిల్లాల్లో కూడా భారీగా ప్రాణనష్టం జరిగింది. మృతుల కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వం రూ.4 లక్షల పరిహారం ప్రకటించింది. రాష్ట్రంలో బుధవారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయి, భారీ క్యుములోనింబస్ మేఘాలు అనేక ప్రాంతాలను కమ్మేశాయి. ఈదురుగాలులతో కూడిన వర్షాలతో భారీ హోర్డింగులు, రేకుల షెడ్లు ఎగిరిపోగా, చెట్లు నేలకొరిగాయి. రోడ్లపై చెట్లు విరిగిపడడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కొన్ని వాహనాలు చెట్ల కింద నలిగిపోయాయి. అనేక ఇళ్లు ధ్వంసమవగా, శిథిలాల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు శ్రమిస్తున్నాయి. భదోహి జిల్లాలో ఓ వంతెన కూలి అనేక మంది గంగానదిలో పడిపోయారు. మీర్జాపూర్‌లో మరో వంతెన దెబ్బతిని దాదాపు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రతాప్‌గఢ్, కాన్పూర్ జిల్లాలో పిడుగుపాట్లకు గురై నలుగురు ప్రాణాలు కోల్పోయారు. బరేలీ జిల్లాలోని బమియానా గ్రామంలో భారీ గాలులకు నన్హే మియా అనే ఆటో డ్రైవర్ రేకుల షెడ్డుతో పాటు సుమారు 50 అడుగుల ఎత్తుకు ఎగిరి పక్కన ఉన్న పొలాల్లో పడిపోయాడు. కొట్టుకుపోతున్న రేకుల షెడ్డును ఆపబోయి అతడు ఈ ప్రమాదానికి గురయ్యాడు. ఈదురుగాలుల తీవ్రత ఎంత ప్రమాదకరంగా ఉందో తెలిపే ఈ వీడియో సోషల్ మీడియా లో వైరల్ అయ్యింది. ఈ ఘటనలో చేతులు, కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడిన నన్హే మియా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టాలపై అధికారు లు వెంటనే స్పందించాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశించారు. సహాయక చర్యలు వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, డివిజనల్ కమిషనర్లకు సూచించారు. ప్రతి మూడు గంటలకు ఒకసారి తనకు నివేదికలు పంపాలని ఆదేశించారు.

# ఇంధన వాడకాన్ని తగ్గిద్దాం

- ప్రజలకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పిలుపు
- గవర్నర్ కాన్వాయ్‌లో 50 శాతానికి వాహనాల కుదింపు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే14:

ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఇంధన పొదుపు, విదేశీ మారక ద్రవ్య సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు తమ వంతుగా కదిలి రావాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. ఈ మేరకు గవర్నర్ వీడియో సందేశాన్ని లోక్‌భవన్ గురువారం విడుదల చేసింది. దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రధాని ఇచ్చిన పిలుపు మేరకు తన కాన్వాయ్‌లోని వాహనాలను 50శాతానికి తగ్గించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. కాగా, మాదక ద్రవ్యాల నిర్మూలనపై గవర్నర్ ప్రత్యేకంగా మాట్లాడారు. నషా ముక్త్ తెలంగాణ కార్యక్రమాన్ని చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలలు, వర్సిటీల అడ్మిషన్ ఫామ్‌ల్లోనే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామనే ప్రతిజ్ఞను చేర్చాలని సూచించారు. హిమాచల్ ప్రదేశ్‌లో తాను చేపట్టిన ఉద్యమం మీడియా సహకారంతోనే విజయవంతమైందని, తెలంగాణ మీడియా సైతం ఈ అంశానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

# మరోమారు తెరపైకి ఫార్ములా ఈ రేస్ కేసు

- కెటిఆర్ తదితరులకు ఎసిబి నోటీసులు
- జూలై 31న విచారణకు రావాలని ఆదేశాలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 14:





తెలంగాణలో సంచలనం రేపిన ఫార్ములా'ఈ రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు కీలక అధికారులకు ఏసీబీ ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. జూలై 31వ తేదీన విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ'కార్ రేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆయనతో పాటు ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3 హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎలఎన్ రెడ్డి, ఏ4 స్పోర్ట్స్ కన్‌స్టలెంట్ కిరణ్ మల్లేశ్వర్‌రావుకు సమన్లు జారీ అయ్యాయి. జులై 31న విచారణకు రావాలని కోర్టు ఆదేశించింది. 2023లో నిర్వహించిన ఫార్ములా ఈ'కార్ రేసు కేసులో నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు మళ్లించినట్లు ఏసీబీ అభియోగపత్రంలో పేర్కొంది. ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్, అర్వింద్ కుమార్, బీఎలఎన్ రెడ్డిలతో సహా ఎఫఈఓ సంస్థ ప్రతినిధులను ప్రశ్నించింది. ఫార్ములా'ఈ కారు రేసు నిర్వహణలో జరిగిన అక్రమాలపై ఏసీబీ ఇప్పటికే లోతైన దర్యాప్తు జరిపి అభియోగపత్రాన్ని దాఖలు చేసింది. ఈ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా మాజీ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎలఎన్ రెడ్డిలను ఏసీబీ పేర్కొంది. వీరితో పాటు ఏ4గా స్పోర్ట్స్ కన్‌స్టలెంట్ కిరణ్ మల్లేశ్వర్ రావు, ఏ5గా ఎఫఈఓ సంస్థపై కేసులు నమోదయ్యాయి. 2023లో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా'ఈ రేసు కోసం నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు నిధులు మళ్లించారన్నదే ప్రధాన అభియోగం. హెచ్ఎండీఏ ఖాతా నుంచి సుమారు 55 కోట్ల రూపాయలను ఎఫఈఓ సంస్థకు బదిలీ చేసినట్లు ఏసీబీ ప్రాథమికంగా గుర్తించింది. ముందస్తు అనుమతులు లేకుండానే ఇంత భారీ మొత్తాన్ని విదేశీ సంస్థకు ఎలా చెల్లించారన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్, అరవింద్ కుమార్ సహా పలువురు ప్రతినిధులను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. తాజాగా ఏసీబీ కోర్టు ఈ కేసును విచారణకు స్వీకరించి సమన్లు జారీ చేయడంతో.. జూలై 31న కోర్టులో ఏం జరగబోతుందనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది.

# ఢిల్లీలో గ్యాంగ్ రేప్!

- స్లీపర్ బస్సులో మహిళపై డ్రైవర్, కండక్టర్ అత్యాచారం

టైమ్ అడిగిన మహిళను బస్సులోకి లాగి కిరాతకం

ఆలస్యంగా వెలుగులోకి ఘటన.. నిందితుల అరెస్టు

న్యూఢిల్లీ, మే 14 :

దేశ రాజధాని న్యూఢిల్లీలో ఘోరం చోటు చేసుకుంది. దేశాన్నే దిగ్భ్రాంతికి గురి చేసిన 'నిర్భయ' ఘటనను తలపిస్తూ మరో మహిళ సామూహిక అత్యాచారానికి గురైంది. 30 ఏళ్ల మహిళపై ఓ ప్రైవేటు స్లీపర్ బస్సులో డ్రైవర్, కండక్టర్అత్యాచారానికి పాల్పడ్డారు. న్యూఢిల్లీలో గత సోమవారం(మే 11న) రాత్రి జరిగిన ఈ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రాగా.. నిందితులిద్దరినీ పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నూఢిల్లీలోని పిటంపురా ప్రాంతానికి చెందిన బాధిత మహిళ(30)కు ముగ్గురు పిల్లలు ఉన్నారు. మంగోల్‌పురి ప్రాంతంలోని ఓ పరిశ్రమలో పని చేస్తున్న ఆ మహిళ.. విధులు ముగించుకున్న తర్వాత ఎప్పట్లాగే సోమవారం రాత్రి కూడా ఇంటికి బయలుదేరింది. అయితే, మార్గమధ్యలో సరస్వతీ విహార్ బ్లాక్–బీ బస్టాండ్ వద్ద ఆగి ఉన్న ప్రైవేటు స్లీపర్ బస్సు వద్ద ఓ వ్యక్తిని ఆమె గమనించింది. అతని వద్దకు వెళ్లి సమయం ఎంత అని అడిగింది. కానీ, ఆ వ్యక్తి బాధిత మహిళను బస్సులోకి బలవంతంగా లాగి వాహనాన్ని వెంటనే నాంగ్లోయి ప్రాంతం వైపు పోనించాడు. అప్పటికే బస్సులో కండక్టర్ కూడా ఉన్నాడు. బస్సును నాంగ్లోయి మెట్రో స్టేషన్ సమీపంలో ఆపిన డ్రైవర్, కండక్టర్.. బాధితురాలిపై అత్యాచారం జరిపారు. అనంతరం ఆమెను అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. అనంతరం బాధితురాలు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మే 12న ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ తర్వాత గంటల వ్యవధిలోనే నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకొని న్యాయస్థానంలో హాజరుపరిచారు. కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా పోలీసులు మరిన్ని ఆధారాలు సేకరిస్తున్నారు. కాగా, ఈ గ్యాంగ్ రేప్ ఘటనను ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఖండించింది. నిర్భయ హత్యాచార ఘటన పునరావృతమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది.. ఈ సామూహిక అత్యాచార ఘటన సమాజానికి మాయని మచ్చని ఢిల్లీ మాజీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ ఆందోళన వ్యక్తం చేశారు.

# ఎసిబికి చిక్కిన మరో లంచావతారం

- 10వేలు తీసుకుంటుండగా పట్టివేత

వరంగల్, (వార్త వేదిక సూర్య)-మే14:

పూర్వీకుల ఆస్తిని తన పేరుపై మ్యుటేషన్ కోసం సంప్రదించిన బాధితుడి నుంచి లంచం డిమాండ్ చేసిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తహసీల్ కార్యాలయంలో ఆరఐగా పనిచేస్తున్న జి రాంబాబు బాధితుడి నుంచి రూ. 10 వేలు తీసుకుంటుండగా గురువారం వరంగల్ రేంజ్ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నగదును స్వాధీనం చేసుకుని ఆరఐపై కేసు నమోదు చేసి వరంగలఏసీబీ కోర్టులో హాజరు పరిచినట్లు ఏసీబీ అధికారులు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 అనే నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, వాట్సప్ నంబర్ 9440446106కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

# ఉత్కంఠకు తెర..

(మొదటి పేజీ తరువాయి)

ప్రియాంకాగాంధీకి క్షేత్రస్థాయిలో ఐయూఎంఎల్ మద్దతు అత్యంత కీలకం. ఈ నేపథ్యంలో కూటమిలో ఉన్న మిత్రపక్షాన్ని నొప్పించడం ఇష్టం లేకనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి 140 అసెంబ్లీ స్థానాలకు గాను, 102 చోట్ల ఘన విజయం సాధించింది. అయితే, పార్టీలోని 63మంది ఎమ్మెల్యేలలో 47మంది మద్దతుతో కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ చివరివరకు రేసులో ఉన్నప్పటికీ అధిష్ఠానం ఆచితూచి అడుగు వేసింది. ఒకవేళ ఆయనను సీఎం పోస్టుకు ఎంపిక చేస్తే ఎంపీ పదవికి రాజీనామా చేయాల్సి రావడం, ఆరు నెలల్లో ఉప ఎన్నిక ఎదుర్కోవాల్సి ఉండటంతో హైకమాండ్ ఆలోచనలో పడింది. క్షేత్రస్థాయిలో సతీశన్‌కు ఉన్న 'పీపుల్స్ చాయిస్' ఇమేజ్, కేసీ వేణుగోపాల్‌కు వ్యతిరేకంగా రాష్ట్రంలో వెలసిన పోస్టర్లు, కార్యకర్తల ఆందోళనల మధ్య సుదీర్ఘ చర్చల అనంతరం ఆయన్నే సీఎంగా ఖరారు చేసింది. ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయసేకరణలో ఇదే విషయం వెల్లడైంది. కాగా, ముఖ్యమంత్రిగా సతీశన్ మే 18న ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది.

### న్యాయవాది నుంచి సీఎం పీఠం వరకు

కేరళ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న 61ఏళ్ల సతీశన్.. సామాన్య కార్యకర్త నుంచి సీఎం స్థాయికి ఎదిగిన నేతగా గుర్తింపు పొందారు. వృత్తిరీత్యా కేరళ హైకోర్టులో న్యాయవాది అయినప్పటికీ.. లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తూనే సామాజిక అంశాలపై లోతైన అవగాహన పెంచుకున్నారు. ఎర్నాకుళం జిల్లా నెట్టూరులో జన్మించిన సతీశన్ రాజకీయ ప్రస్థానం కళాశాల దశలోనే ప్రారంభమైంది. ఎంజీ యూనివర్సిటీ నుంచి విద్యార్థి సంఘం నాయకుడిగా పనిచేసిన ఆయన.. ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చారు. అనంతరం కాంగ్రెస్‌లో కీలక బాధ్యతలు చేపట్టి, కొచ్చి సమీపంలోని కమ్యూనిస్టుల కంచుకోట పరవూర్ నియోజకవర్గం నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2021లో యూడీఎఫ్ ఓటమి పాలైనప్పటికీ రాహుల్ గాంధీ ప్రోత్సాహంతో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి సీఎం పినరయి విజయన్ ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేశారు. పదేళ్లలో ఎల్‌డీఎఫ్ పాలనపై ఉన్న వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకోవడంలో ఆయన కీలకపాత్ర పోషించారు.

### అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటా: కేసీ

సీఎం పదవికి ప్రధాన పోటీదారులలో చివరివరకు నిలిచిన వేణుగోపాల్ హైకమాండ్ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు ప్రకటించారు. 'నాకు వ్యక్తిగత ఇమేజ్ కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యం. ఒక విధేయుడైన కార్యకర్తగా సతీశన్ ప్రభుత్వానికి నా పూర్తి మద్దతు ఉంటుంది. కేరళలో సుస్థిరమైన, అవినీతి రహిత పాలన అందించడమే అందరి లక్ష్యం' అని ఆయన స్పష్టం చేశారు. సీఎంగా ఎంపిక తర్వాత సతీశన్ తొలిసారి స్పందిస్తూ.. కేరళ ప్రజలు తనపై ఉంచిన బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు. హైకమాండ్ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రాష్ట్ర అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని, సుపరిపాలన అందిస్తామని ఆయన చెప్పారు. కాంగ్రెస్ నేత శశి థరూర్ స్పందిస్తూ.. సతీశన్‌కు దక్కిన ఈ పదవి ఆయన పట్టుదలకు, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతకు దక్కిన అరుదైన గుర్తింపు అని అభివర్ణించారు. సతీశన్ ఎంపికను కూటమిలో రెండో అతిపెద్ద భాగస్వామ్య పక్షమైన ఐయూఎంఎల్ హర్షించింది.

# తైవాన్ విషయంలో తప్పు చేస్తే ఘర్షణ తప్పదు

(మొదటి పేజీ తరువాయి)



వెల్లడించనప్పటికీ.. చైనా అధికారిక మీడియా సంస్థ జిన్‌హువా పలు వివరాలు బయటపెట్టింది. తైవాన్ విషయంలో ట్రంప్‌కు జిన్‌పింగ్ తన వైఖరిని స్పష్టంగా చెప్పారని పేర్కొంది. 'తైవాన్ విషయంలో అమెరికా సరైన పద్ధతిలో వ్యవహరిస్తే.. మన రెండు దేశాల మధ్య సంబంధాలు ఉన్నతంగా స్థిరంగా కొనసాగుతాయి' అని జిన్‌పింగ్ తెలిపినట్లు జిన్‌హువా వెల్లడించింది. వాణిజ్య యుద్ధం వల్ల ఎవరికీ ప్రయోజనం కలగదని, నష్టమే మిగులుతుందని ట్రంప్‌తో జిన్‌పింగ్ అన్నారు. 'వాణిజ్యం విషయంలో ప్రత్యర్థుల్లా కాకుండా మిత్రులుగా ఉందాం. పరస్పర సహకారంతో పనిచేద్దాం' అని జిన్‌పింగ్ సూచించినట్లు పేర్కొంది. మరోవైపు చైనాతో తమకు ఉన్న వాణిజ్య లోటును పూడ్చటమే ముఖ్యమైన అంశమని ట్రంప్ స్పష్టంచేసినట్లు అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. చైనాకు సమీపంలో దక్షిణ చైనా సముద్రంలో ఉన్న తైవాన్ తనదేనని చైనా ఎప్పటి నుంచో వాదిస్తోంది. ఆ ద్వీపంతో ఏ దేశమూ నేరుగా సంబంధాలు పెట్టుకోవద్దని హెచ్చరిస్తూ వస్తోంది. తైవాన్ మాత్రం తాము సర్వస్వతం త్రులమని చెప్పుకుంటోంది. తైవాన్‌తో అనధికారి సంబంధాలు కొనసాగి స్తున్న అమెరికా.. ఆ దేశానికి ఆయుధాలు, ఇతర సాంకేతికతలను అంది స్తోంది. కాగా, జిన్‌పింగ్ హెచ్చరికల నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో కీలక వ్యాఖ్యలు చేశారు. తైవాన్ విషయంలో అమెరికా విధా నంలో ఏమార్పూ ఉండదని స్పష్టంచేశారు. చైనాతో తైవాన్ స్వచ్ఛందంగా కలిసిపోయేందుకు ముందుకొస్తే తమకు అభ్యంతరం లేదని, బలవంతంగా ఆ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తే మాత్రం చైనా పెద్ద తప్పు చేసినట్లే అవుతుందని హెచ్చరించారు.

### హోర్ముజ్‌ను తెరిచి ఉంచాల్సిందే..

హోర్ముజ్ జలసంధిని స్వేచ్ఛాయుత నౌకారవాణా కోసం తెరిచి ఉంచాల్సిందేనని ట్రంప్, జిప్‌పింగ్ నొక్కి చెప్పారు. ఈ జలసంధిపై ఎవరి నియంత్రణ ఉండరాదని ఇద్దరు నేతలు అంగీకారానికి వచ్చినట్లు వైట్‌హౌస్ పేర్కొంది. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండరాదన్న అమెరికా వాదనకు జిన్‌పింగ్ సంపూర్ణ మద్దతు ఇచ్చినట్లు తెలిపింది.

# వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మధుసూధనాచారి




చౌటుప్పల్ మే 14 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో విశ్వకర్మ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం రాత్రి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి హాజరయ్యారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణాన్ని తిలకించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కళ్యాణ మహోత్సవానికి రావడానికి చాలా అదృష్టంగా భావిస్తున్నాను, అంతేకాకుండా వేల కొద్ది భక్త జనాన్ని నా జీవితంలో ఎక్కడ కూడా చూడలేదని అన్నారు, అదేవిధంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ప్రపంచానికే జ్ఞానాన్ని అనగా ఆధ్యాత్మిక జ్ఞాన బోధన చేసిన గొప్ప అధ్యాత్మిక వేత్త అన్నారు. స్వామి వారు తన కాలజ్ఞాన బోధనల ద్వారా సమాజాన్ని జాగ్రుతపరచడమే కాకుండా సమాజంలో ఉన్నటువంటి మూఢనమ్మకాలని ప్రజలకు వివరించి వాటిపైన కొరడా జులిపించారు అని అన్నారు. ఆధ్యాత్మిక జీవనం అంటే అందరూ సోదర భావంతో మంచి కర్మలు చేసి జీవించడమే అన్నారు. స్వామి వారు అందించినటువంటి బోధనలో లిఅప్పుడే చెప్పెను వీరబ్రహ్మేంద్రస్వామి అనే నానుడి ప్రజల్లో ఆనాటి నుండి నేటి వరకు అంతేకాకుండా భవిష్య తరాలకు కూడా వినిపిస్తుందని చెప్పారు. స్వామి వారు బోధించిన కాలజ్ఞానం, కాళికాంబ హంస కాళికాంబ మొదలైన సాహిత్యం ప్రజల హృదయాలలో అనగా అన్ని వర్గాల ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచి ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా అమ్మ ప్రేమ మరియు భక్తి ఇవి రెండు ఎప్పుడు కూడా కల్తీ కాకూడదు అని చెప్పారు. సమాజంలో రెండు రకాల మనుషులు ఉంటారని మొదటి రకం దాతలు రెండో రకం గ్రహీతలని, కానీ ఇచ్చేవారు లేదా దాతలు మరణానంతరం కూడా జీవించి ఉంటారని పుచ్చుకున్న వారు లేదా గ్రహీతలు వారు మరణించినంతవరకే వారి జీవించి ఉంటారని ఒక గొప్ప దాతృత్వ భావాన్ని తెలియజేశారు. అనేక దేవాలయాలు అనేక సందర్భాల్లో విశ్వకర్మ బంధువులు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమాలకు ఆహ్వానించినప్పుడు వెళ్లడం జరిగింది కానీ ఈరోజు నా జీవితంలో ఎన్నడూ జరగాని నా మనసు పైన ముద్ర వేసినటువంటి అపురూపమైనటువంటి ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషం కలిగించింది అని అన్నారు. ఈ మున్సిపల్ పట్టణంలో ఎంతో శ్రమకు ఓడ్చి ఈ బ్రహ్మంగారి దేవాలయాన్ని మీరు కట్టుకోవడం ఆ నిర్మాణానికి సహకరించిన కార్యవర్గ సభ్యులకు దాతలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణం కమిటీ అధ్యక్షులు పోలోజు శ్రీనివాసాచారి, విశ్వకర్మ మనమయ సంఘం అధ్యక్షులు పంతంగి మదనాచారి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు ముట్కులోజు కిషోర్ చారి పంతంగి నగేష్ చారి, దేవరకొండ నరసింహాచారి, దాసోజు సంపూర్ణ చారి, శశిభూషణం చారి పోలోజు సత్యనారాయణ చారి కాసోజు వీరాచారి, ఎర్రోజు యాదగిరి చారి తదితరులు పాల్గొన్నారు.



## బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి - సిపిఎం

మోటకొండూరు, మే 14 (వార్త వేధిక సూర్య):-

సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు మాట్లాడుతూ 17 సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారం చేసితప్పించుకొని తిరుగుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను ఎందుకు అరెస్టు చేస్తలేరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యం వెంటనే వీడి అరెస్టు చేయాల్సిన బాధ్యత తీసుకోవాలని సామాన్యులకు ఒక న్యాయం కేంద్ర మంత్రి కొడుకుకు ఒక న్యాయమా అని విమర్శించారు న్యాయపరమైన విచారణ పారదర్శకంగా నిర్వహించాలని మైనర్ బాలికకు న్యాయం చేయాలని బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం సముచిత పరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి మండల కార్యదర్శి కొల్లూరు అంజనేయులు సిహెచ్ రోమన్ టౌన్ కార్యదర్శి వడ్డే బోయిన మహేందర్ గోసంగి పరమేశ్వర్ బైరపాక సర్వయ్య కొల్లూరి శ్రీహరి కాదూరి నరసింహ చెరుకు అనిల్ బొట్ల మైసయ్య వడ్డే బోయిన అచ్చయ్య కొంతం యాదగిరి రెడ్డి శ్రీ నివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో "వాక్ ఫర్ వాటర్" పాదయాత్రకు భారీ సన్నాహాలు

మైలర్ దేవ్ పల్లి, మే 14 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న "వాక్ ఫర్ వాటర్" పాదయాత్ర విజయవంతానికి భారీ ఎత్తున సన్నాహాలు జరుగుతున్నాయి. నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాదయాత్ర నిర్వహణపై సమగ్ర చర్చ జరిగింది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అనేక కాలనీల్లో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే ఈ పాదయాత్ర ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు. నీటి ఎద్దడి కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసు కునేందుకు కాలనీ అసోసియేషన్లతో సమన్వయం పెంచాలని నిర్ణయించారు. నీటి సమస్యకు తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం అవసరమని పేర్కొన్న నాయకులు, "వాక్ ఫర్ వాటర్" కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రజలను చైతన్యపరిచి పాదయాత్రలో భాగస్వాములను చేయాలని సూచించారు. పాదయాత్రలో పాల్గొనే ప్రజలు, కార్యకర్తలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమం క్రమశిక్షణతో సజావుగా జరిగేలా ప్రత్యేక బృందాలను నియమిం చినట్లు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు తమ తమ డివిజన్లలో పూర్తి బాధ్యతతో పని చేసి కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని సంకల్పించారు. శుక్రవారం నిర్వహించనున్న "వాక్ ఫర్ వాటర్" పాదయాత్ర కిస్మత్పూర్ డివిజన్ నుంచి ప్రారంభమై బండ్లగూడ డివిజన్ మీదుగా హైదర్శకోట్ డివిజన్ పరిధిలోని పరమేష్ కేఫ్ చౌరస్తా వరకు కొనసాగనుంది. ఈ పాదయాత్ర రాజేంద్రనగర్ ప్రజల నీటి హక్కుల సాధనలో కీలక మైలురాయిగా నిలవాలని నాయకులు ఆకాంక్షించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో కీలక సమీక్ష**
**అధికారుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం**
**జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖల అధికారులకు ఆదేశం**

మైలర్ దేవ్ పల్లి, మే 14 ( వార్త వేదిక సూర్య ) :




రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించి, మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచాలని గౌరవ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిం చిన కీలక సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి , వాటర్ వర్క్స్, మరియు విద్యుత్ శాఖలకు సంబంధించిన పలు పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అన్ని శాఖల అధికారులు ఒకరికొకరు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. విద్యుత్ లైన్ల నిర్వహణ మరియు తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి ఉన్నతాధికారులు, విద్యుత్ శాఖ అధికారులు మరియు ఇతర విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధించి ఎమ్మెల్యే అధికారులకు పలు మార్గదర్శకాలను జారీ చేశారు.

# బండి భగీరథుని వెంటనే అరెస్టు చేయాలి




## బూర్గు కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

చౌటుప్పల్ మే 14 వార్తా వేదిక సూర్య

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు మైనర్ పై లైంగిక దాడికి పాల్పడిన, ఫోక్సో కేసు నిందితుడు బండి భగీరథుని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్, మండల కమిటీల ఆధ్వర్యంలో గురువారం చౌటుప్పల్ బస్టాండ్ ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ 17 ఏండ్ల బాలికను మానసికంగా, లైంగికంగా వేధిస్తున్నాడని కేసు నమోదైనప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వెనక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కుమారుడి పై వచ్చిన ఆరోపణలు కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. లిబేటి బచావోలిఅని చెప్పే కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఏమీ మాట్లాడట్లేదు, ఫోక్సో కేసు ఉన్న నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేసి, ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, నాయకులు చీక సంజీవరెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, చీర్క అలివేలు, బోయ యాదయ్య, పొట్ట శ్రీనివాస్, ఆకుల ధర్మయ్య, కందగట్ల ఆనంద్, కొండే శ్రీశైలం, కొంతం శ్రీనివాస్ రెడ్డి, బత్తుల రామచంద్రం, బాలగోని బాలరాజు, ఫకీర్ పెంటారెడ్డి, జగ్గం అంజయ్య, పాల్గొనడం జరిగింది.

# కాటేదాన్ చౌరస్తాలో సిపిఎం రాస్తారోకో




## బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్

మైలర్ దేవ్ పల్లి, మే 14 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ మండల పరిధిలోని కాటేదాన్ చౌరస్తా వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రి, బీజేపీ నాయకుడు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమా నికి హాజరైన సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ మాట్లాడుతూ, గతంలో ఇలాంటి ఘటనల్లో పేదలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి అరెస్టులు చేసిన ఉదాహరణలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీకి చెందిన నేత కుమారుడు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బయటకు ఒకరినొకరు వ్యతిరేకిస్తున్నట్లు మాట్లాడుతున్నప్పటికీ, ఆచరణలో మాత్రం పరస్పర సహకారంతో వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బండి భగీరథపై క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు బి. వెంకటయ్య, పార్టీ సభ్యులు దీపక్, భిక్షపతి, రాజారెడ్డి, చంద్రయ్య, ప్రవీణ్, సచిన్, శశి, ఇమ్రాన్, ట్రాఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ జిల్లా పాఠశాలలో ఘనంగా బడిబాట




## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులోనే : ప్రధానోపాధ్యాయులు శ్రీలత

మైలర్ దేవ్ పల్లి, మే 14 ( వార్త వేదిక సూర్య ) :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా గురువారం రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ జిల్లా పాఠశాలలో "బడిబాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల చేరికలు పెంపొందించడం, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్యపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పేరెంట్-టీచర్ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు, డిజిటల్ విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి పలు సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. పాఠశాలలో అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందం విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తోందని, ప్రతి విద్యార్థి విద్యలో రాణించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి తమ పిల్లలను చేర్పించాలని, అలాగే పరిసర ప్రాంతాల్లో చదువుకు దూరంగా ఉన్న పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశం అనంతరం ఉపాధ్యా యులు, విద్యార్థులు కలిసి పాఠశాల పరిసర ప్రాంతాల్లో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న సదుపాయాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచారానికి తల్లిదండ్రులు, స్థానికులు మంచి స్పందన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాజేంద్రనగర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, ఉపాధ్యాయులు రజియా బేగం, సాయి ప్రసాద్ రావు, రంగారెడ్డి, సుజాత, రోజారాణి, జ్యోతి, హేమలత, పద్మావతి, సురేష్, కమలమ్మ, అనిత, కృష్ణవేణి, కవిత, పాఠశాల ఏఏపీసీ చైర్మన్ వాణి తదితరులు పాల్గొన్నారు.



# పీజేటీఎస్ఏయూలో భారత్--ఆస్ట్రేలియా స్మార్ట్ ఫార్మ్ నెట్‌వర్క్ ప్రారంభం

## - 2047 నాటికి మానవ రహిత వ్యవసాయం దిశగా అడుగులు: ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

మైలర్ దేవ్ పల్లి, మే 14 ( వార్త వేదిక సూర్య ) :

రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్), చార్లెస్ స్టర్ట్ విశ్వవిద్యాలయం, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యా లయం, బెంగళూరు సైన్స్ అండ్ టెక్నాలజీ క్లస్టర్, సీఓఈ--ఎఫ్‌పీఓ బెంగళూరు సంయుక్త ఆధ్వర్యంలో "ఇండియా--ఆస్ట్రేలియా స్మార్ట్ ఫార్మ్ నెట్‌వర్క్" కార్యక్రమాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమం ద్వారా వాతావరణ అనుకూల వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయ సాంకేతికతలు, ఖచ్చిత వ్యవసాయ విధానాలు, స్థిరమైన సాగు పద్ధతులు, నవకల్పనల రంగాల్లో భారత్--ఆస్ట్రేలియా దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వేదిక ద్వారా రెండు దేశాల విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, నూతన సంస్థలు, పరిశ్రమలు మరియు ఇతర భాగస్వామ్య సంస్థల మధ్య సంయుక్త పరిశోధనలు, ప్రయోగాత్మక ప్రాజెక్టులు, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. సదస్సులో భారత్, ఆస్ట్రేలియా దేశాలకు చెందిన ప్రభుత్వ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నూతన సంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు హాజరై య్యారు.

భారత్‌లో ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ మాట్లాడుతూ రైతులు వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు భారత్--ఆస్ట్రేలియా భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ విద్యాసంస్థలు, పరిశ్రమలు, సాంకేతిక నిపుణులు, రైతుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడంలో ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. 2047 నాటికి మానవ రహిత వ్యవసాయం దిశగా దేశం ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం ప్రతినిధి డాక్టర్ విశాల్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వాస్తవ సమస్యల పరిష్కారానికి అంతర్జాతీయ శాస్త్రీయ భాగస్వామ్యాలు అవసరమన్నారు. చార్లెస్ స్టర్ట్ విశ్వవిద్యాలయం ప్రో వైస్ చాన్స్‌లర్ మైకేల్ ఫ్రెండ్ మాట్లాడుతూ పరిశోధన, ఆవిష్కరణల ద్వారా స్థిరమైన మరియు వాతావరణ అనుకూల వ్యవసాయ అభివృద్ధికి ప్రపంచ స్థాయి భాగస్వామ్యాలు అవసరమని పేర్కొన్నారు. రిచ్ సీఈఓ రష్మీ పింపాలే మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఉపయోగపడే స్థిరమైన పరిష్కారాల అభివృద్ధికి పరిశోధనా సంస్థలు, నూతన సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ విభాగాల మధ్య బలమైన అనుసంధానం ఏర్పడుతుందని తెలిపారు. ఈ భారత్--ఆస్ట్రేలియా స్మార్ట్ ఫార్మ్ నెట్‌వర్క్ ద్వారా స్మార్ట్ వ్యవసాయ సాంకేతికతలు, వాతావరణ అనుకూల వ్యవసాయ విధానాలు, సంయుక్త ఆవిష్కరణలకు మరింత ప్రోత్సాహం లభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సి.హెచ్ విద్యాసాగర్, పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, హిల్లరీ మాక్గీచీ, ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ బెంగళూరు, అనంత రామన్, బెంగళూరు సైన్స్ అండ్ టెక్నాలజీ క్లస్టర్ సీఈఓ, దీప్తి సునీల్, రామలక్ష్మి, తెలంగాణ ఉద్యాన శాఖ సంయుక్త సంచాలకులు తదితరులు పాల్గొన్నారు.



## ఈస్ట్ మారేడ్పల్లి లో మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పర్యటన

సికింద్రాబాద్, మే 14(వార్తా వేదిక సూర్య)

ఈస్ట్ మారేడ్పల్లి టీచర్స్ కాలనీ, జిహెచ్ఎంసి గ్రాండ్ పలు ప్రాంతాల్లో గురువారం మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ తో కలిసి పర్యటించారు. అనంతరం అక్కడ ఉన్న బస్తీ వాసులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ మాట్లాడుతూ... మీకు ఎ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి సర్కిల్ డిసి డాకు నాయక్, డిఈఈ సందీప్, ఎఈ వరుణ్, రాంకీ ఇంచార్జి అరుణ, ఎలక్ట్రికల్ ఇండియా యూడిబి స్పోర్ట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మోండా మార్కెట్ డివిజన్ లోని పరిశుద్ధ కార్మికుల కొరత వల్ల గత కొన్ని రోజులుగా ఫిర్యాదుల వస్తున్నాయని ప్రజల ఆరోగ్య ప్రమాదాలకు గురికాకుండా వీలైనంత త్వరగా శానిటేషన్ వర్కర్లను పెంచాలని కోరుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని గత కొన్ని నెలల నుండి నాలాల డిసిల్టింగ్ పై నిరక్ష్యం చేయకుండా జాగ్రతలు పాటించాలని కోరారు.

## బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్, మే 14(వార్త వేదిక సూర్య)



బౌద్ధనగర్ డివిజన్ అల్లాడి రాజకుమార్ నగర్,అశోక్ నగర్ లో పర్యటించి అక్కడ బస్తి వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మంచినీటి సరఫరా సమస్యలను ఆమె దృష్టికి తీసుకొనివెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మీకు ఎ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సలీమ్ సూపర్వైజర్ శ్రీకాంత్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంది నారాయణ, రాజేష్, జాల సాయి యాదవ్, సుజాత, సులోచన, సుమతి, జయశ్రీ భూలక్ష్మి పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో మహిళ అదృశ్యం

- శంషాబాద్‌లో శంషాబాద్ పోలీస్ స్టేషన్.కేసు నమోదు

మైలర్ దేవ్ పల్లి, మే 14 ( వార్త వేదిక సూర్య ) :



కుటుంబ విషయమై భర్తతో గొడవపడి ఓ మహిళ అదృశ్యమైన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ మండలం పిల్లోనిగూడ గ్రామానికి చెందిన పానుగంటి లక్ష్మమ్మ (50), సిద్దయ్య దంపతులు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత 10 రోజుల క్రితం సిద్దయ్య వదిన మరణించగా, కర్మకాండల నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి షాద్‌నగర్ సమీపంలోని రామేశ్వరం ఆలయానికి వెళ్లారు. అక్కడ భార్యాభర్తల మధ్య సంసార విషయమై గొడవ జరిగింది. బుధవారం (మే 13న) ఉదయం వీరంతా తిరిగి ఇంటికి చేరుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో భర్త నిద్రిస్తుండగా, మనస్తాపానికి గురైన లక్ష్మమ్మ ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయింది. తన వెంట ఫోన్ కూడా తీసుకెళ్లలేదు. బాధితురాలు బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భర్త సిద్దయ్య పోలీసులను ఆశ్రయించారు. తప్పిపోయిన మహిళ 5.5 అడుగుల ఎత్తు, చామనఛాయ రంగు కలిగి ఉండి, ఆకుపచ్చ రంగు చీర ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న ఇన్స్‌పెక్టర్ కె. నరేందర్ రెడ్డి దర్యాప్తు చేపడుతున్నారు. ఆచూకీ తెలిసిన వారు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

# మణికొండలో బడి-బాట కార్యక్రమం ఘనంగా నిర్వహణ



### - విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే బలమైన పునాది : ఎంఈఓ నిరంజన్

మైలర్ దేవ్ పల్లి, మే 14 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా మణికొండ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో "బడి-బాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడం, బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి గండిపేట మండల విద్యాధికారి నిరంజన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి చిన్నారికి విద్య హక్కు అని, బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించడం ద్వారా సమాజ అభివృద్ధికి, భావి భారత నిర్మాణానికి బలమైన పునాదులు వేయవచ్చని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు, డిజిటల్ విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు వంటి అనేక సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారిని ప్రతిరోజూ పాఠశాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు నేడు ప్రైవేట్ విద్యాసంస్థలకు తీసిపోని విధంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిం చాలని, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని బడి-బాట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బండి భగీరథను అరెస్టు చేయాలి

### : సీపీఐ నేత పానుగంటి పర్వతాలు డిమాండ్

మైలర్ దేవ్ పల్లి, మే 14 ( వార్త వేదిక సూర్య ) :




కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమా రుడు బండి భగీరథపై నమోదైన పోక్సో కేసులో ప్రభుత్వం విచారణ పేరుతో జాప్యం చేస్తోందని, వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకో వాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. గురువారం శంషాబాద్ పట్టణంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 17 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం చేసిన ఆరోపణలతో భగీరథపై పోక్సో కేసు నమోదైందని, అయినప్పటికీ అధికార ప్రభావంతో కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపిం చారు. తండ్రి కేంద్ర మంత్రి కావడంతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని భగీరథ గతంలో కూడా పలు వివాదాల్లో నిందితుడిగా నిలిచాడని, అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని విమర్శించారు. ప్రేమ పేరుతో మైనర్ బాలికను మోసగించి అత్యాచార యత్నం చేయడం దారుణమని, ఇలాంటి నిందితులను సమాజం క్షమించ కూడదని పర్వతాలు పేర్కొన్నారు. నేరాన్ని కప్పిపుచ్చేందుకు బండి సంజయ్ వివిధ సభల్లో ప్రశ్నించే వారిని బెదిరించే ధోరణిలో మాట్లాడటం హేయమైన చర్య అనిఅన్నారు. తండ్రిగా విఫలమైన బండి సంజయ్ కనీసం మంత్రిగా అయినా చట్టాలను, ప్రజాస్వామ్యాన్ని గౌరవించి తన కుమారుడిని చట్టానికి అప్పగించాలని సూచించారు. మంత్రి పదవిని అడ్డం పెట్టుకొని కొడుకును కాపాడేం దుకు ప్రయత్నించడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శిం చారు. ఈ కేసుపై ప్రజల్లో చర్చ జరగకుండా చేయడానికి మతపరమైన నినాదాలను ఉపయోగిస్తూ యువత దృష్టిని మళ్లించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్‌ను మంత్రివర్గం నుంచి తప్పించి పార్టీ పరువు కాపాడుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి పాల్గొన్నారు.

# ప్రజల కోసం పోరాడే నాయకత్వం..




### "వాక్ ఫర్ వాటర్"తో మరో ముందడుగు : పటోళ్ల కార్తీక్ రెడ్డి



మైలర్ దేవ్ పల్లి, మే 14 ( వార్త వేదిక సూర్య ) :

ప్రజల సమస్యలే తన అజెండాగా ముందుకు సాగుతున్న రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి నార్సింగి సర్కిల్ పరిధిలో నెలకొన్న నీటి సమస్యలు, అధిక నీటి బిల్లులపై ప్రజలకు అండగా నిలుస్తూ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో ఈ నెల 16న నిర్వహిం చనున్న "వాక్ ఫర్ వాటర్" కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని నార్సింగి బీఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహిం చారు. ప్రజల ఇబ్బందులను దగ్గరగా తెలుసుకుని, వారి తరఫున ప్రశ్నించే నాయకుడే నిజమైన నాయ కుడు అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకూ డదు... ప్రతి ఇంటికి తాగునీరు అందాలి... ప్రజలపై అన్యాయమైన బిల్లుల భారం తగ్గాలి అనే లక్ష్యంతో కార్తీక్ రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న ఆయన నాయకత్వానికి కార్యకర్తలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సమావేశం మొత్తం "జై తెలంగాణ" నినాదాలతో ఉత్సాహభరితంగా సాగింది. సమావే శంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





## దేవరకొండ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకుల వదిత్య రమేష్

దేవరకొండ మే 14 ( వార్త వేదిక సూర్య):-

చందంపేట మండలం బొల్లారం గ్రామంలో జరిగిన ట రిసెప్షన్ఊ వేడుక లో పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఈ కార్యక్రమంలో బి .ఆర్.ఎస్ పార్టీ నాయకులు లోకాసని తిరుపతయ్య. మాజీ సర్పంచ్ నేనవత్ లాల్ సింగ్ .నర్సింమ్మ నాయక్ చంద్ర బాబు మల్లేశ్ మాతృ నాయక్ గ్రామ ప్రజలు తదితరులు నాయకులు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామి ఆలయం ప్రారంభోత్సవం లో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ మే 14 ( వార్త వేదిక సూర్య):-



దేవరకొండ మండలం లోని గన్య నాయక్ తండా గ్రామం లో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవం కార్యక్రమం లో పాల్గొన్న బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ ఈ సందర్భంగా ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి అని అన్నారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమం లో మద్దిమడుగు పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కేతావత్ జయరాం గురు స్వామి రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, స్థానిక సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్ , నేనావత్ గోపి , నేనావత్ రాంచందర్, నేనావత్ నగేష్ నాయక్, నేనావత్ నాగార్జున , నేనావత్ రమేష్ నాయక్, నేనావత్ రవి , అఖిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన

-అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారు

-కేసీఆర్ గారు ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు

-ఇప్పటికైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా సకాలంలో వడ్లు కొనుగోలు పూర్తి చేయాలి

-దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ మే 14 (వార్త వేదిక సూర్య):-



ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన చెందుతున్నారు అని దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం డిండి మండలం తవక్లపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారు అని అన్నారు. గన్ని బ్యాగులు ఇచ్చే పరిస్తితిలో ప్రభుత్వం లేదు అని అన్నారు. కేసీఆర్ గారు ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు అని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 2 కేజిల వడ్లు కట్ చేస్తున్నారు అని వెంటనే ఆపాలని కోరారు. మిల్లర్లు 3కేజీలు కట్ చేస్తున్నారు అని ఆయన తెలిపారు. అధికారులు ఏం చేస్తున్నారు కొనుగోలు కేంద్రాల్లో తిరగాలి అని సూచించారు ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుంది అని అన్నారు. పాలన చేతకాకుంటే రేవంత్ రెడ్డి దిగిపోవాలి అని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన 7గ్యారంటీలు,420హామీలు అమలు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు, సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, రవీందర్ రావు, గొడుగు వెంకటయ్య, గిరమోని శ్రీను,రమావత తులిసీరామ్, జంగయ్య,నాయకులు తదితరులు పాల్గొన్నారు



## బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ మే 14 (వార్త వేదిక సూర్య):-



కొండమల్లెపల్లి మండలం గాజీనగర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.అనంతరం గ్రామస్తులు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పేట రమేష్,రమావత్ తులిసీరామ్, బొడ్డుపల్లి కృష్ణ, వడత్య బాలు,రమావత్ శంకర్,చిన్న,తదితరులు పాల్గొన్నారు

## రబీ సీజన్‌లో వచ్చిన ధాన్యమును ఎప్పటి వరకు కొనుగోలు చేస్తారు

### మంత్రులకు సిపిఎం సూటి ప్రశ్న

నల్లగొండ బ్యూరో, మే 14 (వార్తా వేదిక సూర్య )



రబీ సీజన్ ప్రారంభమై సుమారు 45 రోజులు గడుస్తున్న ముఖ్యమంత్రి, మంత్రులు సమీక్ష చేయడం మంచిదే అని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఇపుడు జిల్లా పర్యటనకు వచ్చిన పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరు లక్ష్మణ్, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమీక్ష సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బీహార్‌లో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి హామాలీల కొరత ఉందని అనటం అశ్చర్యంగా ఉందన్నారు. అక్కడ ఎన్నికలు ఉంటే ఇక్కడ హామాలీల కొరత ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. ఒక రకంగా రాష్ట్ర ప్రభుత్వం ధాన్య సేకరణపై నిరంతర పర్యవేక్షణ లేకపోవటం వలనే దీనికి కారణమన్నారు. గత సీజన్‌లలో కొనుగోలు చేసిన ధాన్యం గోదామ్‌లలో నిండుగా ఉందని మిల్లర్లు చెబుతున్నారు. దీనిని ఖాళి చేయించి ప్రస్తుతం వస్తున్న ధాన్యం దించుకోవడానికి మిల్లర్ల వద్ద 2 నుండి వారం రోజులు పడుతుందని చెప్పారు. కొన్ని మిల్లుల దగ్గర రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తు న్నారని జిల్లా అధికారుల దృష్టికి తెచ్చిన ఫలితం లేదన్నారు. ఇప్ప టికైనా కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవకతవకలను ఎప్ప టికపుడు అరికట్టి, 10 రోజులలో ధాన్యం మొత్తం కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లారీల కొరతను ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు. ఆర్భాటంగా ప్రకటించే మా టల కన్నా చేతలు ఉండాలని మంత్రులను కోరారు. మంత్రులు, ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా 10 రోజుల్లో కొనుగోలు చేయక పోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చెస్తామని హెచ్చరించారు.

## మద్దెపురి సతీష్ చంద్ర యాదవ్ చేసిన సేవలు మరువలేనివి : డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు

నల్లగొండ బ్యూరో, మే 14 (వార్తా వేదిక సూర్య )

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరిగా మద్దెపురి సతీష్ చంద్ర యాదవ్ ఆ శాఖకు అందించిన సేవలు మరువలేనివని తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఫిర్యాదుల అథారిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు కొనియాడారు. ఇటీవల కాల్వ ప్రమాదంలో మరణించడంతో గురువారం జిల్లా కేంద్రంలోని బండారు గార్డెన్లో జరిగిన సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులు సతీష్ చంద్ర భార్య మద్దెపురి ప్రవళిక, కూతుర్లు మీనాక్షి, హారిణి లను పరామర్శించి ఓదార్చారు.అనంతరం మాట్లాడుతూ ఆయన నిర్వహించిన శాఖలో ఉత్తమ సేవలు అందిస్తూ ఉన్నతాధికారులతో పేరు ప్రతిష్టలు పొందారని తెలిపారు.అదేవిధంగా యాదవ కులాన్ని ప్రోత్సహిస్తూ సంఘ భవన నిర్మాణానికి 15 లక్షలు విరాళంగా ఇవ్వడం జరిగింది అన్నారు.ఆయన ప్రమాదంలో చనిపోవడం దురదృష్టకరమని అన్నారు. ఆయన మరణం యాదవ సంఘానికి తీరనిలోటని పేర్కొన్నారు. యాదవ సంఘం వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట యాదవ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పల్లెబోయిన కాన్సి రాములు, సీనియర్ అడ్వకేట్ శ్యాంసుందర్, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణ, తరాల పరమేష్, విద్యావంతుల జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు, మద్ది శ్రీనివాస్ యాదవ్, పర్వతాలు,రావుల బిక్షం తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి

## ప్రజాపాలనలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజాప్రభుత్వ ధ్యేయం

## నేనావత్ బాలు నాయక్

దేవరకొండ మే 14 (వార్త వేదిక సూర్య):-



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీ భావన నిర్మాణ పనులకు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కొండమల్లేపల్లి పట్టణంలోని కులం, మతం, రాజకీయాలకు అతీతంగా పేదల ఆత్మగౌరవపు చిరునామ, ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇస్తుంది మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లను విజయవంతంగా లబ్దిదారులకు అందించాము. రెండవ విడత, మూడవ విడత, నాల్గవ విడతలో కూడ గూడులేని ప్రతి పేదవాడికి ఇల్లు అందించే లక్ష్యంగా ప్రతి గ్రామం, పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం స్థానిక ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ డ్రైనేజీ నిర్మాణాన్ని చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు డ్రైనేజీ పూర్తయితే వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగు సమస్యలు తగ్గి ప్రజలకు స్పష్టమైన ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు కొండమల్లేపల్లి గ్రామ ప్రజలు ఓటు వేసి గెలిపించినందుకు చరిత్రలో నిలిచేలా అభివృద్ధి పనులు చేస్తామని ఆయన అన్నారు డ్రైనేజీ పనుల్లో నాణ్యత లోపం లేకుండా చూడాలని అధికారులను సూచించారు దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా మా ప్రభుత్వం కట్టుబడి ఉంది



## దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

దేవరకొండ మే 14 (వార్త వేదిక సూర్య):-

దేవరకొండ పట్టణంలోని 3వ వార్డులో చీఎ167 నుండి గాజీనగర్ దీ రోడ్డు వరకు నగరాభివృద్ధి నిధుల నుండి 120.00 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ దేవరకొండ పట్టణంలో బాష్పక సుమలత – విజయ్ గారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇంటి యాజమానికి శుభాకాంక్షలు తెలిపారు పట్టణ అభివృద్ధి పనులకు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం లేకుండా అధికారులు పరిశీలించాలని, లోపం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా



కృషి చేస్తానని ఆయన తెలిపారు ఆడబిడ్డలు ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తే ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరుస్తుంది అన్నారు మహిళ సాధికారత పెరిగితే తెలంగాణ ప్రగతి మరింత వేగంగా పరుగులు తీస్తుంది అన్నారు కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా మా ప్రభుత్వం కట్టుబడి ఉంది ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అభయాంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి

### -ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

### -దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ మే 14 (వార్త వేదిక సూర్య):-

ప్రతి ఒక్కరు అభయాంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ మండలం గన్యానాయక్ తండాలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్,బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్, రామావత్ తులిసీరామ్,బొడ్డుపల్లి కృష్ణ, నేనావత్ నగేష్,తదితరులు పాల్గొన్నారు





## 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులు రద్దు చేసేవరకు పోరాటం ఆగదు

### రంగనాథ్ మిశ్రా కమిషన్ ను వెంటనే అమలుచేయాలి

### దళిత క్రైస్తవులపట్ల అన్నీ రాజకీయ పార్టీల వైఖరి తెలపాలి

### తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ బిషప్ దుర్గం ప్రభాకర్

నల్లగొండ బ్యూరో, మే 14 (వార్తా వేదిక సూర్య )

సూర్యాపేట రూరల్ మండలం కేసారం , బేతెస్థ ప్రార్థన మందిరం నందు సూర్యాపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్ ఆధ్వర్యంలో జరిగిన దళిత క్రైస్తవ సమావేశంలో ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కల్పించాలని, అది రాజ్యాంగం కల్పించిన హక్కు గా డిమాండ్ చేశారు.గతంలో భారత ప్రభుత్వం రంగనాథ్ మిశ్రా జాతీయ కమిషన్ (2004)ను ఏర్పాటు చేసిందనీ మాజీ సీజేఐ రంగనాథ్ మిశ్రా అధ్యక్షతన, ఇది 2007 లో దళిత క్రైస్తవులు వివక్షను ఎదుర్కొంటున్నారని నివేదికను ప్రభుత్వంనకు సమర్పించారనీ దానిని వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. మరియు 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులు రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు దేశం లోని అన్నీ రాజకీయ పార్టీల వైఖరి కూడా తెలపాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమం లో రెవ. బొక్క ఏలీయా రాజు, రెవ. డా. డి. జాన్ ప్రకాష్, రెవ. పంది మార్క్,పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ ప్రేమ్ సాగర్,పిట్టల సామెల్,రెవ. సి. హెచ్. కిరణ్ కుమార్,యల్క ప్రభాకర్,మామిడి కృష్ణ, ఎన్.భాస్కర్, డి. రాజు,బాణాల సైమన్, విజయలక్ష్మి,ప్రేమ్ సాగర్, గెర్షోము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ లో ఆచార్య బుర్ర రాములు వర్ధంతి

నల్లగొండ బ్యూరో, మే 14 (వార్తా వేదిక సూర్య )

మానవ హక్కుల వేదిక ఉమ్మడి నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో హక్కుల నేత ఆచార్య బుర్ర రాములు 15 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా గురువారం నల్లగొండ పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక ప్రతినిధి చింతమల్ల గురువయ్య మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయ ఆచార్యునిగా బుర్ర రాములు మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగిన ప్రతిసారి ప్రజల తరఫున ముందుండి పోరాడి మార్గదర్శిగా నిలిచారని వారి స్ఫూర్తిని కొనసాగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నేడు సామాజిక,రాజకీయ ఆర్థిక పరిస్థితులలో మానవ హక్కులు నానాటికి అనునం కాపాడుతున్న దృష్ట్యా ప్రతి పౌరుడు చైతన్యవంతమై ప్రశ్నలాగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు జీ మోహన్ మాట్లాడుతూ.. ఆచార్య బుర్ర రాములు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు జీవితాంతం కట్టుబడి పనిచేసిన మానవ హక్కుల ఉద్యమకారుడని కొనియాడారు. విద్యార్థులు, రైతులు, కార్మికులు, దళితులు, గిరిజనులు వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన నిరంతరం పోరాడారని తెలిపారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నో ప్రజా సమస్యలపై ఆయన గొంతెత్తి ప్రశ్నిస్తూ సామాజిక న్యాయం కోసం కృషి చేశారని గుర్తుచేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో, నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, హక్కుల ఉల్లంఘనలపై నిర్భయంగా స్పందించడంలో ఆయన పాత్ర విశిష్టమని పేర్కొన్నారు.అదేవిధంగా యువతలో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు బుర్ర రాములు చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. సమానత్వం, ప్రజాస్వామ్యం, మానవ హక్కుల పరిరక్షణ కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్కినపల్లి వీరస్వామి, రాష్ట్ర నాయకులు మోహన్, చింతమల్ల గురవయ్య, కే.పర్వతాలు, పందుల సైదులు, ఇందూరి సాగర్, వెంకటరమణ,లక్ష్మల్ల మధు, జానకిరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాది రైతు పక్షపాతి ప్రభుత్వం



## నల్గొండ పట్టణంలో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ తనిఖీలు

నల్లగొండ బ్యూరో, మే 14 (వార్తా వేదిక సూర్య )



నల్గొండ పట్టణంలోని శివాజీనగర్, రామగిరి, హైదరాబాద్ రోడ్, ఎన్జీ కళాశాల పరిసర ప్రాంతాల్లో గురువారం ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్. శివశంకర్ రెడ్డి, ఎఫ్ఎస్డబ్ల్యూ టెక్నీషియన్ ఎం. వెంకటపతి, ఎఫ్ఎస్డబ్ల్యూ డ్రైవర్ పి. వంశీ పాల్గొన్నారు. డ్రైవ్‌లో భాగంగా వీధి వ్యాపారులు, టీ దుకాణాలు, ఫుడ్ కార్టు, బేకరీలు, హోటళ్లు తదితర ఆహార వ్యాపార సంస్థలను తనిఖీ చేశారు. వంట నూనెలను టీపీసీ మీటర్‌తో పరీక్షించడంతో పాటు టీ పొడి, పాలు, మిరప పొడి, పసుపు నమూనాలను ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్‌లో పరీక్షించారు. తాగునీటి నమూనాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయాల్లో పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వ్యాపారులకు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ చేతులను తరచుగా శుభ్రం చేసుకోవడం, గ్లౌజులు, హెడ్ క్యాప్స్ వినియోగించడం, పరిశుభ్రమైన దుస్తులు ధరించడం, ఆహార పదార్థాలను మూతపెట్టి ఉంచడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వీధి వ్యాపారులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహార పదార్థాలను మాత్రమే ప్రజలకు అందించాలని అధికారులు కోరారు. వాడిన వంట నూనెలను పూర్తిగా తొలగించి కొత్త నూనెలను వినియోగించాలని సూచించారు. నూనెలను పరిమితికి మించి వేడి చేయరాదని, టీపీసీ శాతం 25 శాతానికి మించకూడదని తెలిపారు. అలాగే వాడిన వంట నూనెలను ఇతరులకు విక్రయించకుండా, ఎఫ్ఎస్ఎస్ఏఐ రూకో పథకం కింద నమోదు చేసుకున్న అగ్రిగేటర్లకే విక్రయించాలని సూచించారు. ఈ విధంగా విక్రయిస్తే వాడిన నూనెలకు నగదు చెల్లించి సేకరిస్తారని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సురక్షిత ఆహార విక్రయాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.







### రబీలో రైతులు పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొంటాం

### ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్నాం

### 4600 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో వేశాం

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

నల్లగొండ బ్యూరో, మే 14 (వార్తా వేదిక సూర్య )

దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.గురువారం నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం చెట్ల చెన్నారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న అనంతరం అక్కడే రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. గడచిన రెండున్నర సంవత్సరాలలో అత్యధికంగా వరి పండించిన కొనుగోలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు .ప్రతి రైతుకు మద్దతు ధర వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రబీలో 65 లక్షల ఎకరాలలో 140 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందని తెలిపారు. అందులో 80 నుండి 90 లక్షలు మెట్రిక్ టన్నులు ప్రభుత్వం కొనుగోలు చేయనుందని, ధాన్యం కొనుగోలుకై 18.67 కోట్ల గన్ని బ్యాగులను పిపిసి సెంటర్లకు పంపించినట్లు మంత్రి వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రతి సెంటర్తో పాటు, మండల ,నియోజకవర్గ స్థాయిలో అధికారులను నియమించామని ,ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల వాహనాలను వినియోగించుకునేలా జిల్లా కలెక్టర్లకు విస్తృత అధికారాలు కల్పించామని ,రాష్ట్రవ్యాప్తంగా రబీ ధాన్యం కొనుగోలుకు 8575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ,ఇప్పటివరకు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని,4600 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లలో జమ చేయడం జరిగిందని,

రానున్న రెండు, మూడు రోజుల్లో మరో 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు పంపించడం జరుగుతుందని,అలాగే 3000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయనున్నామని చెప్పారు. మూడు లక్షల 84,000 మంది రైతుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు మంత్రి వెల్లడించారు. నల్గొండ జిల్లాకు సంబంధించి ఐదు లక్షల 46000 ఎకరాల్లో 14 లక్షల 65 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం పండిందని,ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నల్గొండ జిల్లాలో 7 లక్షల 24 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, నల్గొండ జిల్లాలోనే 456 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని ,కోటి 22 లక్షల గన్ని బ్యాగులు ఇచ్చామని, 53,611 మంది రైతులకు మద్దతు ధర చెల్లించి 692 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, రెండు, మూడు రోజుల్లో మరో 400 కోట్లు రైతుల ఖాతాలలో ట్రాన్స్ఫర్ చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 1000 వాహనాలను రబీ ధాన్యంకై ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు పండించిన ధాన్యాన్ని ఎంఎస్పీ చెల్లించి కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, ధాన్యం సేకరణలో పశ్చిమబెంగాల్ కూలీలను వినియోగిస్తున్నందున అక్కడ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా హమాలీల సమస్య ఉత్పన్నమైందని ,తరుగు,తాలు విషయంలో మిల్లర్లు ,ట్రేడర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1800 మిల్లులు ఎంఎస్పి ఆపరేషన్ లో పాల్గొంటున్నాయని, 12 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఇంటర్మీడియట్ గోదాం సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి వెల్లడించారు.

రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. రబీలో రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని ,అంతేకాక నిర్దేశించిన సమయంలో రైతుల ఖాతాలలో ధాన్యం డబ్బులు జమ చేయడం జరుగుతుందని, ట్రాన్స్పోర్ట్ ,హమాలి సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, ఈసారి పెద్ద ఎత్తున పంట వచ్చిందని, రైతులకు కష్టం కలగకుండా రైతుల చెంతకే వచ్చి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. గతంలో కంటే ఈ రబీలో నల్గొండ జిల్లాలో అత్యధిక ధాన్యం పండిందని ,గతం తో పోలిస్తే 30000 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా పండినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఏర్పడిన హమాలి, ట్రాన్స్పోర్ట్ సమస్యను పరిష్కరించడం జరిగిందని , బుధవారం ఒక్కరోజే నల్గొండ జిల్లాలో 19000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, రానున్న పది రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు. ఏ ఎంఆర్పి కాలువల లైనింగ్ కోసం 450 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతున్నదని, ఎస్ఎల్ బి సి సొరంగం పూర్తయితే జిల్లాలో మరింత దాన్యం దిగుబడులు పెరుగుతాయి అన్నారు .లారీలు అవసరం ఉంటే మరిన్ని వినియోగించాలని, ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో లారీలు అవసరం ఉన్న కొనుగోలు కేంద్రాలకు ముందుగా పంపించాలని చెప్పారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు సాఫీగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్ పి శరత్చంద్ర పవర్ ,రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్, పౌరరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి నాయక్, డిఎస్ఓ వెంకటేశం, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు మంత్రుల వెంట ఉన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

### రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

### ధాన్యం సేకరణలో సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయం చేసుకొని ముందుకు సాగాలి

### మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్

### ఈ నెల 25 లోగా ధాన్యం సేకరణ అన్ని కొనుగోలు కేంద్రాలలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ బ్యూరో, మే 14 (వార్తా వేదిక సూర్య )



ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 67% దాన్యం సేకరణ పూర్తయినట్లు తెలిపారు. ఈ రబీలో దాన్యం ఎక్కువగా పండిన దృష్ట్యా అంతే కాక ధాన్యం ఒకేసారి మార్కెట్ కు రావడం వల్ల లారీలు, హమాలీ తదితర సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అంతేకాక యాసంగి సీజన్లో గాలి దుమారం ఎక్కువగా ఉంటుందని, దానివల్ల రైతులు ఇబ్బంది పడేందుకు అవకాశం ఉందని అన్నారు. గత సీజన్లో కొన్న దాన్యం గోదాములలో ఉండటం వల్ల ప్రస్తుత ధాన్యాన్ని నిలువ ఉంచుకునేందుకు స్థల భావం వల్ల మిల్లర్లకు ఇబ్బందిగా ఉందని, అయినప్పటికీ ఎన్ని ఇబ్బందులు వచ్చినా మిల్లర్లు కూడా రైతులను కాపాడాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తిగా ప్రభుత్వానికి సహకరించాలని, మిల్లుల వద్ద ధాన్యాన్ని దించుకోవడం వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మిల్లింగ్ చార్జీలను విడుదల చేసిందని, అంతేకాక మిల్లర్ల సమస్యలను కూడా పరిష్కరించుకునేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలను వేగవంతం చేసే ఉద్దేశంతో ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను వెచ్చించి యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తెలంగాణలో అత్యధిక వరి ధాన్యం పండించడం రికార్డు అని తెలిపారు. దేశంలో తెలంగాణ వరి ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. 65 లక్షల ఎకరాలలో వరి విస్తీర్ణం ఉండగా, 140 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం యాసంగిలో దిగుబడి వచ్చినట్లు తెలిపారు. దాన్యం సేకరణలో రాష్ట్ర వ్యాప్తంగా 1800 మిల్లులు పాల్గొంటున్నాయని ,8575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 32 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసి 4800 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, రాష్ట్రంలో 11500 వాహనాలు ధాన్యం కొనుగోలుకు వినియోగిస్తున్నామని చెప్పారు. ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని లారీలు హమాలీల సమస్యను పరిష్కరించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఉన్న అన్ని రకాల లారీలు, డీసీఎంలు వాహనాలను ఇతర పనులకు వినియోగించకుండా కేవలం ధాన్యానికి వినియోగించి పది రోజుల్లో ధాన్యం ప్రక్రియ మొత్తం పూర్తిచేసేలా చూడాలన్నారు. అలాగే హమాలీల సమస్యను కూడా అధిగమించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, స్థానికంగా కూలీలు దొరికినట్లయితే వారిని కూడా హమాలీలుగా వినియోగించుకోవాలని చెప్పారు. తెలంగాణలో రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని, అందువల్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. తడిచిన ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపించాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. ట్రాన్స్పోర్ట్ లారీలు ఎవరైనా ధాన్యం అన్లోడింగ్ ,షిఫ్టింగ్ విషయంలో ఇబ్బంది పెడితే బ్లాక్ లిస్ట్ లో ఉంచాలన్నారు. అన్ని రకాల లారీలు, వాహనాలను 10 రోజులు ధాన్యం రవాణాకు వినియోగిస్తే త్వరగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు పంపించవచ్చని ఆయన అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ మంత్రి ,జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ఒక సమయాన్ని నిర్దేశించుకుని ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, ధాన్యం సేకరణలో సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని, ట్రాన్స్పోర్టు వాహనాల సమస్యను పరిష్కరించేందుకు లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ నుండి సహకారం తీసుకోవాలని, ఈ రబీలో పెద్ద ఎత్తున ధాన్యం పండినందున అధికంగా ఇబ్బందులు ఉన్న దృష్ట్యా కొనుగోలులో జాప్యం జరిగినట్లు తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొంటున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తూ ఇటు రైతులకు, అటు ప్రజలకు ఉపయోగపడుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను అప్పుగా తెచ్చి దాన్యం సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ధాన్యం సేకరణ త్వర త్వరగా పూర్తి అయ్యేందుకు ప్రతి మిల్లుకు ఒక అధికారిని కేటాయించాలని, ఈ నెల 25 లోగా ధాన్యం సేకరణ అన్ని కొనుగోలు కేంద్రాలలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్నం పెట్టే రైతన్నకు అదనంగా రెండు గంటలైనా పనిచేయాలని అధికారులతో కోరారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ లు ఆయా జిల్లాల వారీగా ధాన్యం సేకరణ వివరాలను సమావేశానికి తెలియజేశారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ,దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి, శంకర్ నాయక్,డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,నల్గొండ నగర కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, రైతు కమిషన్ సభ్యులు,మూడు జిల్లాల ఎస్ పి లు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు ,మున్సిపల్ చైర్మన్లు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# మహేశ్వరంలో మహిళ అదృశ్యం



**మహేశ్వరం మే 14 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం మండలం ని లో మహేశ్వరం గ్రామానికి చెందిన దుగ్గిరాల రాజేష్ (36) తన భార్య అనిత (30) కనిపించకుండా పోయిందని మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, కుటుంబంలో డబ్బు విషయంపై జరిగిన గొడవ అనంతరం అనిత ఈ నెల 6వ తేదీ తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదని, మొబైల్ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్‌లో ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: మహేశ్వరం పోలీస్ స్టేషన్: 8712662684 ఇన్‌స్పెక్టర్: 8712662368 ఎస్‌ఐ ఆఫ్ పోలీస్: 8712662404

# నిమ్మకు నీరెత్తినట్టు అధికార మరియు పాలకవర్గం

**- కుక్కల దాడితో పాడి రైతులకు తీరని నష్టం,లేగా దూడ పై పిచ్చికుక్కల దాడి**

**- లబోదిబోమంటున్న రైతాంగం పట్టించుకోని పాలకవర్గం వారం రోజుల్లోనే పదుల సంఖ్యలో పశువులు గొర్రెల పై దాడి**

**- సోషల్ మీడియాలోనూ, ప్రత్యక్షంగాను తెలిసిన స్పందించకుండా మొద్దు నిద్రలో అధికారులు నాయకులు**



**గుండాల ,మే 14 వార్తవేదిక వేదిక సూర్య :** గుండాల సుద్దాల గ్రామానికి చెందిన పలువురి రైతుల వ్యవసాయ క్షేత్రంలో కుక్కల దాడి కుక్కల స్వైర విహారంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టానికి గురవుతున్నారు. ఈ తరుణంలో రైతులకు మనోధైర్యం కల్పించే చర్యలు కూడా చేపట్టని అధికార వర్గం పాలకవర్గం దేవుడే శరణ్యం అంటూ డిక్కుబిక్కుమంటు దుఃఖ సాగరంలో కొనసాగుతున్న రైతాంగం గొర్రె మందులపై ఒంటరిగా ఉన్న పశువులపై దాడి చేస్తూ రైతన్న ఉక్కిరిబిక్కిరి చేస్తున్న కుక్కలు వారం రోజులుగా ఇదే దినచర్యగా కొనసాగుతున్న స్థానిక పాలకవర్గం స్పందన కలవడంతో రైతులు లబోదిబోమంటూ కన్నీరు అవుతున్నారు కాయకష్టం చేసి పాడి సంపాదన పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్న కుటుంబాలు కన్నీరే శరణమైతున్నాయి అయితే ఇప్పటికైనా పాలకవర్గం తగు చర్యలు తీసుకొని కుక్కల బెడదను తగ్గించాలని కోరుకుంటున్నట్లు రైతులు విన్నవించుకుంటున్నారు

# నిప్పులు చెరిగే ఎండలో చెమటోడుస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేరా...?

**- పని ప్రదేశంలో రోజుకు రెండుసార్లు ముఖ ఆధారిత హాజరును రద్దు చేయాలి**

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి**





**మోటకొండూర్, మే 14 , వార్త వేధిక సూర్య :** నిప్పులు చెరిగే ఎండలో చెమటోడుస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడంలో పాలకులు, అధికారులు గోరంగా విఫలమయ్యారని తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి విమర్శించారు. పని ప్రదేశంలో ముఖ ఆధారిత ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ ద్వారా రోజుకు రెండుసార్లు ఫోటో తీయడం వల్ల సాంకేతిక సమస్యలతో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వెంటనే ముఖ ఆధారిత హాజరును రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోటకొండూరు మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని “సదస్సు” మరియు “ధర్నా” కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదగిరి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండే ఉపాధి హామీని ఎత్తివేయడానికి అనేక కుట్రలు చేస్తూ కొత్త కొత్త జీవోలు తెస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జి రామ్ జీ పథకం తెచ్చి కార్మికుల పొట్ట కొట్టిందని అన్నారు. చట్టం మార్చి హక్కుగా ఉన్న పనిని అడుకునే విధంగా మార్చారని విమర్శించారు. చేసిన పనికి వేతనాలు సకాలంలో అందకపోవడం, నెలల తరబడి బకాయిలు పేరకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోపక్క కఠినమైన వాతావరణం పరిస్థితులలో ప్రధానంగా ఎండలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం కూడా దక్కడం లేదని విమర్శించారు. మోడీ ప్రభుత్వం యాంత్రికరణ విధానాన్ని పెంచడం యంత్రాలకు పనులు కల్పించడం వల్ల ఉపాధి కూలీలకు పని కల్పించకుండా పథకాన్ని నీరుగారుస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా పని ప్రదేశంలో తాగునీరు, నీడ కోసం టెంటు, ప్రథమ చికిత్స కోసం మెడికల్ కిట్టు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 ఇవ్వాలని అన్నారు. పని ప్రదేశంలో కార్మికులు గాయపడితే వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరించాలని, ప్రమాద బీమా సౌకర్యం కూడా అందించాలని కోరారు. ఉపాధి హామీ పథకం అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ఏపీఓలకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం రేపు గ్రామీణ సమ్మెను కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులతో కలిసి డిమాండ్లతో కూడిన మెమోరండం మోట కొండూరు మండల ఎంపీడీవో ఇందిరా గారికి అందించినారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు, సిఐటియు జిల్లా నాయకులు కొల్లూరు ఆంజనేయులు పాల్గొని మాట్లాడగా అనంతరం 13 మందితో నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొల్లూరు శ్రీహరి, కాదూరి నరసింహులు, కొప్పుల సత్యలక్ష్మి, రేగు జానకీ ఎగిరి బాలమ్మ , గాజుల శ్రీనివాసు, కొల్లూరి సరిత, మారబోయిన సత్యలక్ష్మి, ఇట్టబోయిన వసంత, కొలుపుల సరూప, గిరిపోయిన గణేషు, బాలకొండ మంజుల, జంగ లక్ష్మి జూకంటి ప్రమీల బలగాని స్వరూప వంగపల్లి లావణ్య భువనగిరి అనసూర్య భూమండ్ల అంజమ్మ ఎగిడి బాలమ్మ వంగపల్లి నరసింహ రేవు జానకి మల్లపద్మ బుగ్గ అలివేలు బీరకాయ లక్ష్మిజింకల రమ భూమల భూలక్ష్మితదితరులు పాల్గొన్నారు.

# కొండపైన నరసింహునికి నిత్య పూజలు

**- స్వామివారి నిత్య రాబడి రూ.29.97 లక్షలు.**



**యాదగిరిగుట్ట మే 14 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య క్షేత్రంలో ఆలయ అర్చకులు నిత్య ఆరాధనలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో జరిగే సువర్ణ పుష్పార్చన, నిత్య కళ్యాణం, వేద ఆశీర్వచనం, సాయంత్రం జరిగిన వెండి మొక్కు జోడి సేవలు, కొండకిందగల సత్యనారాయణ స్వామి వ్రతాలలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కొండపైన అనుబంధాలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుని మొక్కు బడులు చెల్లించుకున్నారు. అనుబంధాలయమైన పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి నిత్య రాబడిలో భాగంగా గురువారం రోజున రూ. 29,97,382,వచ్చినట్టు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు మాధవాచార్యులు, రాకేష్ కుమార్ చార్యులు, మురళి కుమార్ చార్యులు, శ్రీనాథ్ చార్యులు,ఇన్చార్జి వెంకటేష్, ఎస్పీఎఫ్ ఏఎస్ఐ నాగేశ్వరరావు, సిబ్బంది రాజా గౌడ్, మధు, యాదగిరి, దేవస్థాన సిబ్బంది కొమ్మ గాని కుమార్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలి

**- సిఐ రాఘవేందర్ రెడ్డి**



**మహేశ్వరం మే 14 వార్త వేదిక సూర్య :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి, మహేశ్వరం మండల ముస్లిం సంఘాలతో పీస్ మీటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహేశ్వరం మండల వివిధ గ్రామాల ముస్లిం నాయకులతో సమావేశం నిర్వహించి పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం స్టేషన్ హౌస్ ఆఫీసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి. సబ్ ఇన్స్పెక్టర్లు రాఘవేందర్. ప్రసాద్. అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ . బక్రీద్ పండుగ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గం అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ సమీర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. నాగారం గ్రామ సర్పంచ్ లింగం ముదిరాజ్. నందు పల్లి గ్రామ ఉప సర్పంచ్ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మొహమ్మద్ ఎజాస్ . నాగారం గ్రామ పంచాయతీ సభ్యులు మొహమ్మద్ షాబుద్దీన్ ఖాన్ . మొహమ్మద్ నయీమ్ ఖాన్ .మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ లతీఫ్ ఖాన్. బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ మహేశ్వరం మండల అధ్యక్షులు మహమ్మద్ కమల్ ఖాన్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్.

ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అన్వర్ ఖాన్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ జలాలుద్దీన్. మహేశ్వరం గ్రామ ముస్లిం పెద్దలు షేక్ ఇబ్రహీం. మహమ్మద్ ఇక్బాల్. మొహమ్మద్ జాంగిర్ ఖురేషి. గట్టుపల్లి ముస్లిం సొసైటీ నాయకులు మొహమ్మద్ ఖయ్యూం. ఉపాధ్యక్షులు మహమ్మద్ మహమూద్. మహమ్మద్ ఉమర్. దుబ్బచర్ల ముస్లిం సొసైటీ సభ్యులు సయ్యద్ రిజ్వాన్. మహమ్మద్ రావుఫ్. అమీర్పేట్ ముస్లిం సొసైటీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ మిస్కిన్. సభ్యులు వాజిద్. నాగారం గ్రామ ముస్లిం సొసైటీ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్. నాయకులు మొహమ్మద్ అంజద్ ఖాన్. మమ్మద్ ముక్తార్ ఖాన్. మహమ్మద్ చాంద్. షేక్ అమిరుద్దీన్. షేక్ ఖాజా. మొహమ్మద్ అన్వర్ ఖాన్. మొహమ్మద్ జాకీర్. నందు పల్లి గ్రామ ముస్లిం సొసైటీ నాయకులు మొహమ్మద్ ఖలీల్. ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా. మొహమ్మద్ ఆరిఫ్ పాషా. తదితరులు పీస్ మీటింగ్ లో హాజరైన మహేశ్వరం పోలీస్ అధికారులకు ఘనంగా సన్మానం



# బండి భగీరద్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలి

**మోత్కూరు, మే 14 (వార్తా వేదిక సూర్య);** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరద్ పై నమోదైన పోక్సో కేసులో అతన్ని వెంటనే అరెస్ట్ చేసి, బాధితురాలికి న్యాయం చేయాలని,సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరులో ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిందితునిపై వారం రోజుల క్రిందట పోక్సో చట్టం క్రింద కేసు నమోదైన,నేటికి అరెస్ట్ చేయకపోవడం సరికాదని,వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు.బాధితురాలు కుటుంబసభ్యులు పిర్యాదు చేయడానికి వెళ్తే, పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దారుణంగా ఉందన్నారు. బాధితులను స్టేషన్ ఉంచి ఆ సమాచారాన్ని నిందితులకు చేరవేశారని, నిందితులు కరీంనగర్ లోనే బాధితురాలిపై హాని ట్రాప్ కేసుపెట్టే వరకు పోలీసులు వేచిచూసి, ఆ తర్వాత పిర్యాదు స్వీకరించడం చూస్తుంటే చట్టం పలుకుబడి ఉన్నవారికే చుట్టంగా మారిందనే అర్థం అవుతుందన్నారు. “ భేటీ బచావ్ “అంటూ గొప్పలు చెప్పుకునే బీజేపీ నేతలు ఈ ఘటనపై ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా పనిచేస్తున్న బీజేపీ నాయకుల నుంచే మహిళలకు,బాలికలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.




గతంలో దేశాన్ని కుదిపేసిన ఉత్తరప్రదేశ్ హత్రాస్ ఘటన, మల్లయోధులపై బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ కేసుల్లో బీజేపీ ప్రభుత్వం ఎలాగైతే నిందితులను కాపాడే ప్రయత్నం చేసిందో, ఇప్పుడు కూడా అదే దోరని కనిపిస్తుందని పేర్కొన్నారు. బాధితురాలికి అండగా ఉండవల్సిన ప్రభుత్వం, పోలీసులు నిందితులకు కొమ్ము దారుణమన్నారు. ఇప్పటికైనా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిందితున్ని వెంటనే అరెస్ట్ చేసి,బాధితురాలికు రక్షణ కల్పించాలని సిపిఎం పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, దడిపల్లి సైదులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు పొందిన సరస్వతి విద్యాలయం పూర్వ విద్యార్థులకు ఘన సన్మానం

**ఆత్మకూరు (ఎం), మే 14, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం

ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు పొందిన సరస్వతి విద్యాలయం పూర్వ విద్యార్థులకు ఘన సన్మానం చేశారు.సరస్వతి విద్యాలయం పూర్వ విద్యార్థులు అవిశెట్టి దేవిలత 580,రంగ సింధూర 577, దీగోజు విష్ణు ప్రసాద్ 569,దంతూరి సుధీక్ష 566, కోరే ఉష్షశ్రీ 565,యాస సుధాకర్ రెడ్డ్ 549,తుమ్మల రుచిత 549,కె. అక్షర 544, మజ్జిగ పరుశరాములు 535 బి. తేజశ్రీ 517,బండారి సింధు 515 ఐదు వందలకు పైగా వచ్చిన ఇట్టి విద్యార్థులను సరస్వతి విద్యాలయంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయ బృందము సన్మానించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు మాట్లాడుతూ ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువు ఒకటే మార్గమని చదివే మనకు సమాజంలో కీర్తి ప్రతిష్టలు తెప్పిస్తుందని అందరూ బాగా చదివి భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని చెప్పారు. ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి భవిష్యత్తులో ఇంకా బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. లలిత,ఆర్.సంతోష, ఎండీ యాసీన్, కే. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 348

# వార్త వేదిక సూర్య

యాదాద్రి భువనగిరి
శుక్రవారం,
మే 15, 2026

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మోత్కూరు, మే 14 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కాలనీకి చెందిన పెయింటర్ కూరెళ్ల రమేష్ ఇటీవల ఆకాల మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ కుటుంబ సభ్యులకు పట్టణ పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు కూరెళ్ళ కృష్ణ, నాయకులు బూడిద మల్లేష్, కూరెళ్ళ రమేష్, కూరెళ్ళ సామేల్, కూరెళ్ళ వెంకటేష్, కూరెళ్ల ప్రశాంత్, పల్లె నవీన్, నల్ల సాగర్, మెంట నవీన్, వస్తుప్పల వినోద్,కళ్యాణ్, చెడిపల్లి అజయ్, సందీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదింటి సొంత కళ నెరవేరింది

**- మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్**



**చౌటుప్పల్,మే 14 (వార్తా వేదిక సూర్య):** మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో రాపర్తి మంజుల సైదులు గౌడ్ దంపతులు ఇందిరమ్మ ఇంటిని చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ కౌన్సిలర్ రమ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి సొంతింటి కల నెరవేర్చాలని దృఢ సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్లను దశల వారీగా మంజూరు చేసి వారి కలలను నెరవేరుస్తుందన్నారు. దశల వారీగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. అనంతరం రాపర్తి సైదులు గౌడ్ – మంజుల దంపతులు చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మరియు కౌన్సిలర్ దీప రమ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాదీఖానా చైర్మన్ షేక్ కరీం, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు కొనం వినోద, నాయకులు దీప రాజు పదో వార్డ్ అధ్యక్షులు పోలోజు శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు కానుగు మధు, రాపర్తి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు ప్రభుత్వం తోనే పేదింటి సొంత కళ నెరవేరింది మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ చౌటుప్పల్ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదింటి సొంత ఇంటి కల నెరవేరిందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో గురువారం రాపర్తి సైదులు గౌడ్ మంజుల దంపతులు ఇందిరమ్మ ఇంటిని చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ కౌన్సిలర్ దేప రమ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి సొంతింటి కల నెరవేర్చాలని దృఢ సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్లను దశల వారీగా మంజూరు చేసి వారి కలలను నెరవేరుస్తుందన్నారు. దశల వారీగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. అనంతరం రాపర్తి సైదులు గౌడ్ – మంజుల దంపతులు చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మరియు కౌన్సిలర్ దేప రమ్య రాజు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాదీ2ఖానా చైర్మన్ షేక్ కరీం, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు కోలాన్ వినోద, నాయకులు దేప రమ్య రాజు పదో వార్డ్ అధ్యక్షులు పోలోజు శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు కానుగు మధు, రాపర్తి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు



## ధాన్యం లోడుతో వచ్చిన లారీలను వెంటనే అన్లోడ్ చేయాలి

- రైతులకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదు.
- కలెక్టర్ అనురాగ్ జయంతి



**( యాదాద్రి భువనగిరి బ్యూరో ) వార్తా వేదిక సూర్య:** రైస్ మిల్లుల వద్ద ధాన్యం లోడ్ తో వచ్చిన లారీలు వెంట వెంటనే అన్లోడ్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.గురువారం చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం మల్లికార్జున రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంక రెడ్డి తో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం రైస్ మిల్లులో దాన్యం లోడు లారీలు ఎన్ని ఉన్నాయని ఆరా తీశారు. లోడ్ తో వచ్చిన లారీలను ఎప్పటికపుడు అన్లోడ్ చేయాలన్నారు. ప్రతి రోజు ధాన్యం లోడుతో ఎన్ని లారీలు మిల్లుకు వస్తున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఒక్కో లారీ అన్లోడ్ చేయడానికి ఎంత సమయం పడుతుందని అడిగి తెలుసుకొని వచ్చిన వెంటనే హమాలీలతో అన్లోడ్ చేయించాలన్నారు. ధాన్యం అన్లోడ్ చేయడం కోసం మిల్లులో హమాలీలు సరిపడా ఉన్నారా లేదా అని ఆరా తీసి సరిపడ హమాలీలు లేకపోతే ఎక్కువ మందిని పెట్టుకొని ధాన్యం దిగుమతి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితి లోనూ మిల్లుల వద్ద ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలు ఆగడానికి



వీలు లేదన్నారు. ఏ రోజు వచ్చిన లారీ ఆరోజే అన్లోడ్ చేసి పంపించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే లారీలను తిరిగి పంపించాలన్నారు.అనంతరం చౌటుప్పల్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ధాన్యం కుప్పలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ , ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్... మార్కెట్ యార్డ్ లో ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు అని అడిగి తెలుసుకొని ప్రతిరోజు తేమశాతం చెక్ చేస్తున్నారా,తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యం కాంటా వేయాలని తెలిపారు. కాంటా వేసిన వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. యార్డుకు రోజు ఎన్ని లారీలు వస్తున్నాయి అవి సరిపోతున్నాయా లేదా అదనంగా అవసరం అయితయా అని అడిగారు. తూకం వేసిన ధాన్యం లారీ లేక నిల్వ ఉంచడానికి అవకాశం లేకుండా సరిపడా లారీలు పంపిస్తామన్నారు.ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీల్లేదు కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే లారీలో లోడ్ చేసి మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించండి

**- అదనపు కలెక్టర్ భాస్కరరావు**

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), మే 14 వార్త వేదిక సూర్య :** ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నందున విద్యార్థులను బడిలో చేర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం భువనగిరి మండలం అనంతారం ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి మెగా(రావీ) ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. విద్యా వారోత్సవాలలో భాగంగా పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను,100 శాతం హాజరు నమోదు చేసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.ఇదే కార్యక్రమంలో విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ పి.మదన్మోహన్ బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లిలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి(మెగా (రావీ)ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థుల కోసం ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి అల్పాహారాన్ని అందించడంతో పాటు, ఇంటర్మీడియట్ వరకు ఉచిత మధ్యాహ్న భోజనం అందించనున్నదని ఆయన అన్నారు.జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కందుల సత్యనారాయణ ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ఉన్నత పాఠశాలలో పాల్గొని ఉత్తమ ఫలితాలు వస్తున్న ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులు,ప్రజా ప్రతినిధులను కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెగా(రావీ లలో అధికారులు,ప్రజా ప్రతినిధులు,జిల్లా సెక్టోరియల్ అధికారులు పెసరు లింగారెడ్డి,షేక్ జానీ ఆఫ్జన్,సీ. హెచ్.రాధ,మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల



**యాదగిరిగుట్ట మే 14 (వార్త వేదిక సూర్య) :** పట్టణంలోని 8 వ వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఇంటి లబ్ధిదారులైన గుండ్లపల్లి సారిక సత్యం దంపతులకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అభినందించి,పట్టు వస్త్రాలు, పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 8 వ వార్డు కౌన్సిలర్ పేరబోయిన సత్యనారాయణ, 11వ వార్డు కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, 2 వ వార్డ్ కౌన్సిలర్ బూడిద మధు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుండ్లపల్లి భరత్ గౌడ్, బరిగే రామచందర్, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు బందారపు బిక్షపతి, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**